17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
అమరావతి
బుధవారం 13 డిసెంబర్ 2023 పేజీలు 8

# పటిష్ట సమన్వయం అవసరం

**జిల్లా, మండలస్థాయి ప్రత్యేక అధికారులతో జేసీ డా. పి.సంపత్ కుమార్**

**క్రీడోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశాలు**



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 15 నుంచి ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయంతో మిగతా 2లో...

# ఇన్చార్జిల రాక.. వైసీపీలో కాక

- మోపిదేవికి రేపల్లెలో చెక్
- మద్దాలి గిరికి టికెట్ లేనట్లేనా...
- చిలకలూరిపేట నుంచి గుంటూరు పశ్చిమకు మంత్రి విడుదల బదిలీ
- కత్తెరకు చెక్... సుచరిత తాడికొండ కేటాయింపు
- జిల్లాలో మరికొందరికి టికెట్లు లేనట్లే..!
- పేట రమేష్‌కు కేటాయింపుతో అంబటి టికెట్‌కు ఎసరు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఇంట్రో.... వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఉమ్మడి గుంటూరు జిల్లాలో పెద్ద ఎత్తున మార్పులు చేసేందుకు వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ శ్రీకారం చుట్టారు. ఈ జిల్లా పరిధిలో ఉన్న ఇద్దరు మంత్రులకు సైతం స్థానభ్రంశం కల్పించారు. చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం ఇస్తున్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడుదల రజిని గుంటూరు తూర్పు నియోజకవర్గానికి, వేమూరు నుంచి మంత్రివర్గంలో కొనసాగుతున్న మేరుగ నాగార్జునను సంతనూతలపాడుకు, పంపించారు. జిల్లాలో ఈ ఇద్దరు మంత్రులపై తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు ఐ ప్యాక్ టీం తన సర్వేలో వెల్లడించిందని చెబుతున్నారు. ఇక తాజాగా ఈ ఉమ్మడి జిల్లాతో సంబంధంలేని పోరుగు జిల్లాలకు చెందిన వరికూటి అశోక్ కుమార్‌ను వేమూరుకు,జిల్లాలకు చెందిన ప్రత్తిపాడుకు బాలసాని కిరణ్ కుమార్ ను సమన్వయకర్తలుగా నియమించారు. దీంతో ఈ నియోజకవర్గంలో వైసీపీ క్యాడర్ అయోమయంలో ఉంది. 6



# అవనిగడ్డలో కదం తొక్కిన డీఎస్సీ అభ్యర్థులు

- తహసీల్దార్ కార్యాలయం వద్ద మహా ధర్నా
- తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన అభ్యర్థులు
- గాంధీక్షేత్రానికి తరలివెళ్లిన డీఎస్సీ అభ్యర్థులు
- డీఎస్సీ అభ్యర్థులకు మద్దతు తెలిపిన టీడీపీ, జనసేన నేతలు
- తెలంగాణాలో కేసీఆర్‌కు బుద్ధిచెప్పింది నిరుద్యోగులే
- రాష్ట్రంలో కూడా ఆవిధంగానే బుద్ది చెబుతాం

వివరాలు 2లో

## పంట నష్టపోయిన
# ప్రతి రైతును ఆదుకుంటాం



- వట్టిచెరుకూరు మండలంలో పర్యటించిన జేసీ
- తడిసిన ధాన్యం పరిశీలన
- మిర్చికి భారీ నష్టం జరిగిందని చెప్పిన రైతులు 6

# అట్టహాసంగా ప్రారంభమైన
## అండర్-19 జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంటు

- పీబీ సిద్దార్ధ కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభోత్సవ వేడుకలు
- ఈ నెల 16వ తేదీ వరకు సీఆర్ఎంసీ ఇండోర్ స్టేడియంలో పోటీలు
- దేశం నలుమూలల నుంచి వచ్చిన 325 మంది క్రీడాకారులు



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ : సాంస్కృతిక కళాత్మక కార్యక్రమాల వైభవం.. భారతీయ క్రీడాస్ఫూర్తి తరంగాల కీర్తి పతాకాల మధ్య మిగతా 2లో



## మీడియా ముసుగులో
# దురాగతాలు

- కంచికచర్ల పరిసర ప్రాంతాల్లో యూట్యూబ్ విలేకరి అవతారం
- చిరు వ్యాపారులు, వైసీపీ నాయకులకు బెదిరింపులు
- పట్టణ వైసీపీ అధ్యక్షుడు వేమా సురేష్ బాబు

వివరాలు 2లో





## మున్సిపల్ కమిషనర్‌కు
# జైలు శిక్ష

నెల రోజులు జైలు శిక్ష రూ.2 వేలు జరిమానా విధించిన తెలంగాణ హైకోర్టు 6లో

## పటిష్ట సమన్వయం అవసరం



పనిచేస్తూ పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడో త్సవాల సన్నద్ధతపై సమీక్షించేందుకు జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్.. మంగళవారం జిల్లా, మండలస్థాయి ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోటీ లకు బుధవారంలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉన్నందున ఇంకా ఎవ రైనా ఔత్సాహికులు ఉంటే వారుకూడా గ్రామ, వార్డు సచివాలయం స్థాయి లో రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా మహిళలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలో కాంపిటీటివ్ కేటగిరీలో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయని.. ఇందులో భాగంగా తొలిదశలో గ్రామ స్థాయిలో పోటీల నిర్వహణకు మార్గదర్శకాలకు అనుగు ణంగా జట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాస్థాయి నుంచి మండలాలకు క్రీడాసామగ్రి చేరుకున్నందున అక్కడి నుంచి గ్రామ సచివాలయాల స్థాయి ప్రత్యేక అధికారులకు సామగ్రిని అందజేయాలని సూ చించారు. ఈ వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదుచేయాలన్నారు. మండలస్థాయి ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు గ్రామస్థాయి అధికారుల కు మార్గనిర్దేశనం చేసి పోటీలను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ సూచించారు. సమావే శంలో చీఫ్ కోచ్ ఎస్.ఏ. అజీజ్, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవనిగడ్డలో కదం తొక్కిన డీఎస్సీ అభ్యర్థులు

### తహసీల్దార్ కార్యాలయం వద్ద మహా ధర్నా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో నిరుద్యోగ డీఎస్సీ అభ్యర్థులు కదం తొక్కారు మంగళవారం వేలాదిగా ఒక్కసారిగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా అధికారంలోనికి వచ్చిన వెంటనే మొదటి నెలలోనే మోగా డీఎస్సీ ప్రకటిస్తానని హామీ ఇచ్చి నేటికి నాలుగున్నర సంవత్సరాలు



దాటుతున్నప్పటికి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదని నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణా ముఖ్యమంత్రి కేసిఆర్‌కు నిరుద్యోగులు ఏ విధంగా గుణపాఠం చేప్పారో 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కూడా అదే రీతిలో గుణపాఠం గట్టిగా చెబుతామని ఉపాధ్యాయులను అత్యంత హీనంగా చూస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని ఉపాధ్యాయులు ఉంటేనే భావి భవిష్యత్ తరాలకు బాసట కల్పిస్తారని, నేటి ముఖ్యమంత్రి అటువంటి ఉపాధ్యాయులతో పాటు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులను మోసం చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి సరైన సమయంలో సరైన గుణపాఠం చెబుతామని డీఎస్సీ అభ్యర్థులు తెలిపారు. నిరుద్యోగులకు మద్దతుగా మాజీ ఉపసభాపతి మండల బుద్ధప్రసాద్, ఉత్తరాంధ్ర పట్టబద్ర శాసనమండలి సభ్యులు చిరంజీవి రావ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి రాజా, అవనిగడ్డ టీడీపీ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, గుడివాక శేషబాబు, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండె శ్రీనివాసరావు, జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు దోవాగోవర్ధన, జిల్లా టీడీపీ ఎస్.సి సెల్ నాయకులు ఎం ఆదినారాయణ, ఎం.పి.టిసి సభ్యులు బొప్పన బాణు, లుక్కా పిచ్చయ్య లతో పాటు పెద్ద ఎత్తున నిరుద్యోగులు పాల్గోనగా జనసేన, టీడీపీ నేతలు, అభిమానులు డిఎస్‌సీ అభ్యర్థులకు సంఘీభావం తెలిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన అండర్-19 జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంటు




(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం సాయం త్రం పీబీ సిద్దార్థ ఆర్ట్స్, సైన్స్ కళాశాల ప్రాంగణంలో 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, దేశం నలుమూల నుంచి వచ్చిన క్రీడాకారుల కేరింతలతో ప్రాంగణం హోరెత్తింది. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి మెగా క్రీడా ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్‌జీఎఫ్‌ఐ, ఎస్‌జీఎఫ్ ఏపీ, కళాశాల పతాకాలను ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, టోర్నమెంటు నేషనల్ అబ్జర్వర్ రాజురాణా, టోర్నమెంటు కన్వీనర్ సి.శివ సత్యనారాయణరెడ్డి ఆవిష్కరించారు. 25 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన జట్లు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించాయి. అనంతరం క్రీడాకారులతో క్రీడా స్ఫూర్తి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ముఖ్య అతిథులు ప్రసంగించి.. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రతిభా ప్రదర్శనకు మంచి వేదిక: రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ ఎస్.సురేష్ కుమార్**

రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగు నేల పై నుంచి పుల్లెల గోపీచంద్, సైనా నెహ్వాల్, పీవీ సింధు వంటి గొప్ప క్రీడాకారులు తమ ఆట ద్వారా భారతీయ క్రీడా ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను వెలికితీయడానికి ఈ టోర్నమెంటు గొప్ప వేదిక అని.. ఈ టోర్నమెంటు ద్వారా అంతర్జాతీయ టోర్నీల్లో ప్రతిభచూపగలిగే సామర్థ్యమున్న గొప్ప ఆటగాళ్లు వెలుగులోకి వస్తారని అన్నారు.

**విద్యతో పాటు క్రీడారంగానికీ ప్రాధాన్యం: ఎమ్మెల్సీ టి.కల్పలతారెడ్డి**

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నేతృత్వంలో విద్యతో పాటు క్రీడారంగానికీ అత్యంత ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి అన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా విద్యారంగ సంస్కరణలు అమలుచేయడంతో పాటు క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఈ నెల 15 నుంచి ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడోత్సవాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేస్తాయని.. బ్యాడ్మింటన్ జాతీయస్థాయి టోర్నమెంటుకు విజయవాడ వేదిక కావడం ఆనందంగా ఉందన్నారు.

**మూడు జాతీయస్థాయి టోర్నమెంట్ల నిర్వహణకు అవకాశం: ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.భానుమూర్తిరాజు**

ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.భానుమూర్తి రాజు మాట్లాడుతూ భారతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్‌కు మూడు జాతీయస్థాయి టోర్నమెంట్ల నిర్వహణకు అవకాశమిచ్చినట్లు తెలిపారు. మొదటిది విజయవాడలో జరుగుతున్న అండర్-19 బ్యాడ్మింటన్ టోర్నీ కాగా త్వరలో కాకినాడలో అండర్-19 టెన్నిస్ టోర్నమెంటు, రాజంపేటలో అండర్-14 బాలికల కబడ్డీ టోర్నీలు జరగనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. అవసరమైన నిధులను మంజూరు చేస్తోందని.. 44,998 పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్లను కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. అండర్-19 బ్యాడ్మింటన్ టోర్నీ (బాలురు, బాలికలు) ఈ నెల 16 వరకు పటమట సీఆర్‌ఎంసీ ఇండోర్ స్టేడియంలో జరుగుతుందన్నారు. ఇందులో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 33 టీమ్‌లు పాల్గొంటాయని తెలిపారు. ఇంతమంచి టోర్నీకి సహకారం అందిస్తున్న సిద్దార్థ కళాశాల బృందానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టోర్నమెంటు కన్వీనర్ సి.శివ సత్యనారాయణరెడ్డి, టోర్నమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.రవికాంత, ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి కేవీ రాధాకృష్ణ, పీబీ సిద్దార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ముసుగులో దురాగతాలు

### కంచికచర్ల పరిసర ప్రాంతాల్లో యూట్యూబ్ విలేకరి అవతారం

### చిరు వ్యాపారులు, వైసీపీ నాయకులకు బెదిరింపులు

### పట్టణ వైసీపీ అధ్యక్షుడు వేమా సురేష్ బాబు



**కంచికచర్ల డిసెంబర్ 12 మేజర్ న్యూస్ :** కంచికచర్లకు చెందిన కొండేటి శివ అనే వ్యక్తి మీడియా ముసుగులో ఉండి తనపై దాడి చేయకపోయినా, దాడి చేసినట్లు సృష్టించి తనపై అక్రమ కేసులు బనాయించాడని పట్టణ వైసీ పీ అధ్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఆరోపించారు. మంగళవారం ఎంపీటీసీ సభ్యురాలు వేమా రోజా రమణి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ మాడుగుల శంకర్ తదితరులతో కలిసి తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కంచికచర్ల కు చెందిన శివ అనే వ్యక్తి రెండేళ్ల క్రితం వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన దళితులపై దాడి చేసి గాయపరచటమే కాకుండా, నడిరోడ్డు లో బాధితుడితో కాళ్ళు పట్టించిన సంఘటనలో ఎస్సీ, ఎస్టీ సెక్షన్ తో పాటు, హత్యాయత్నం కేసులో ముద్దాయిగా ఉండి 32 రోజులపాటు జైలు జీవితం గడిపాడన్నారు. అతనిపై రౌడీషీట్ కూడా ఉందన్నారు. ఆ వ్యక్తి కొంత కాలంగా యూట్యూబ్ విలేకరి అవతారం ఎత్తి కంచికచర్ల పరిసర ప్రాంతాల్లో చిరు వ్యాపారులు, వైసీపీ నాయకులను బెదిరింపులకు గురి చేస్తు న్నాడని ఆరోపించారు. జిల్లా పరిషత్ స్థలాలు ఆక్రమించి లక్షలాది రూపా యల సొమ్ము చేసుకున్నాడు అన్నారు అతని కుమారుడు కూడా 3 ఏళ్ల క్రితం ఓ యువకుడి పీక కోసి జైలు జీవితం గడిపాడన్నారు. తండ్రి, కొడుకు ఇద్దరిపై ఇప్పటిక కేసులు నడుస్తున్నాయన్నారు. ఇద్దరిపై తనే కేసులు పెట్టించాననే అపోహతో యూట్యూబ్ విలేకరి ముసుగులో శివ అనే వ్యక్తి గడచిన 3 ఏళ్ళుగా గ్రామంలో అధికార పార్టీ నాయకుడిగా, ఉప సర్పంచ్ గా తాను చేపట్టే కార్యక్రమాలకు అడ్డు తగులుతూ బెదిరింపులకు, దాడులకు ఉసిగొల్పుతూ రెచ్చగొట్టే ధోరణి తో వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ఈ నెల 9 వ తేదీన తన అనుచరుడికి చెందిన బైక్ ను పోలీసులు పట్టుకుంటే, పెనాల్టీ కట్టి బైక్ విడిపించేందుకు పోలీస్ స్టేషన్ కి వెళ్లి, తన అనుచరుని బైక్ గురించి రైటర్ రూం లో పోలీసు సిబ్బంది తో మాట్లాడుతుండగా శివ అనే వ్యక్తి తన మొహం పై కెమేరా పెట్టి వీడియో తీసే ప్రయత్నం చేయగా, మొదటి వీడియో తీయవద్దని చెప్పానన్నారు. వెనక్కి తగ్గినట్లే తగ్గి, రెండు నిమిషాల్లో మళ్ళీ స్టేషన్ వెనుక వైపు నుండి లోనికి వచ్చి, వీడియో తీస్తుండగా, ఇది నా వ్యక్తిగతం, వీడియో తీయవ్దని చేయి అడ్డం పెట్టి నిలవ రించానని చెప్పారు. ఎలాగైనా నా మీద కేసు బనాయించాలని ఆలోచనతో అతనిపై తాను దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడన్నారు. తనపై నేను దాడి చేసిన పోలీసులు కేసు నమోదు చేయలేదంటూ విలేకరుల సంఘం పేరుతో కొంతమంది యూట్యూబ్ విలేకరులతో కలిసి సోమవారం కంచికచర్ల లో నిరసన ప్రదర్శన చేసి, రాజకీయాలకు, వైసీపీ కి అంటగట్టే ప్రయత్నం చేశాడని సురేష్ ఆరోపించారు. దీనికి విలేకరుల సంఘం నాయకుడు, ప్రతిపక్ష టిడిపి నాయకులు వంత పాడటం విడ్డూరంగా ఉందన్నారు. దళితులపై దాడి చేసిన శివ అనే ముద్దాయి, తానేదో దాడిచేశానని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వటం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే శివ అనే వ్యక్తి దళితులపై దాడి చేసినప్పుడు, అతని కొడుకు ఓ యువకుడి పీకి కోసినప్పుడు టిడిపి నాయకులు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. విలేకరి ముసుగులో శివ అనే ముద్దాయి కంచికచర్ల చేసిన దందాలు చాలా ఉన్నాయన్నారు. ఓ కిరాణా వ్యాపారి గుట్కా లు అమ్ముతున్నాడని అతన్ని బెదిరించి వేలాది రూపాయలు డిమాండ్ చేసిన నీచ చరిత్ర శివ ది అన్నారు. ఆ వ్యాపారి భయంతో శివ పై వీడియో కూడా విడుదల చేసిన సంఘటన అందరికీ తెలుసు అన్నారు. చివరికు ఇతని బెదిరింపులు తట్టుకోలేక ఆ వ్యాపారి కుటుంబం ఊరోదిలి పెట్టి వెళ్ళారన్నారు. శివ అనే ముద్దాయి ని అడ్డం పెట్టుకొని టిడిపి నాయకులు, వైసీపీ లో ఉన్న ఇతర సామాజిక వర్గం నాయకులు కంచికచర్ల తన సామాజిక వర్గం, తాను రాజకీయంగా ఎదగకుండా చేయాలని కుట్రలో భాగమే నిన్న జరిగిన సంఘటన అన్నారు. వాస్తవానికి కేవలం శివ అనే వ్యక్తి పై దాడి జరిగిందని మాయ మాటలు చెప్పి మిగతా మీడియా మిత్రులకు చెప్పి, నిరసన ప్రదర్శనకు తీసుకువచ్చారన్నారు. కేవలం శివ అనే వ్యక్తికి, తనకు మధ్య జరిగిన సంఘటనను వైసీపీ కి, కులాలకు ముడి పెట్టే ప్రయత్నం టిడిపి నాయకులు, విలేకరుల సంఘం నాయకుడు చేశాడని ఆరోపించారు. ఇది వైసీపీ ఎలాంటి సంబంధం లేదన్నారు. రాజకీయంగా ఎదగాలంటే ప్రజల్లో ఉండి, వారి మనసు దోచుకోవాలే కానీ, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వాటిని తమకు అనుకూలంగా మలుచుకుని వివాదాలు చేసి ఎదగాలనుకోవటం మంచిది కాదన్నారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు రాజకీయాల్లో ఎదుగుతున్నప్పుడు ఇతర పార్టీల నాయకులు ఏదో ఒకవిధంగా మనల్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తారని, జాగ్రత్తగా ఉండాలని తరచూ తనకు హితబోధ చేస్తారన్నారు. ఇప్పటికైనా మీడియా ముసుగు వేసుకున్న ముద్దాయి శివ అనే వ్యక్తి జాగ్రత్తగా మెలిగితే బాగుంటుందన్నారు. మీడియా మిత్రులందరూ అతను ఎటువంటి ప్రవర్తన కలిగిన వ్యక్తో తెలుసుకుంటారని ఆశిస్తున్నానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు అనుమాల వాసు శివ నాయక్ తంగిరాల సుజిని మాజీ ఎంపీటీసీ సభ్యులు శేషం వాసు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాములవారి ఆలయానికి గ్రామస్థులు శ్రమదానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాముల వారి ఆలయ నిర్మాణంలో గ్రామస్థుల శ్రమదానం మరువలేనిది. అంతా రామమయం ఈ జగమంతా రామమయం అంటూ భక్తి భావంతో గ్రామస్థులు రాములోరి ఆలయానికి ఆలయ నిర్మాణానికి తమ వంతు వారిగా శ్రమదానం చేస్తున్నారు. మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో గ్రామస్థుల సహకారంతో కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్నారు. ఈ ఆలయానికి గ్రామంలోని గ్రామస్థులంతా ఒక మాట ప్రకారం రోజుకు ఒక వార్డు చొప్పున భక్తులు ఆలయ నిర్మాణానికి శ్రమదానం చేసేందుకు కదిలారు. రామరామ అంటూ రామనామ స్మరణంతో గ్రామస్థులు రామాలయ నిర్మాణానికి రాళ్ళు, ఇసుక, సిమెంటు, నీరు వంటివి అందిస్తూ ఆలయ నిర్మాణ ప్రాంగణంలో కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయడం వంటి పనులను గ్రామస్థులే స్వయంగా చేస్తున్నారు. ఆలయ నిర్మాణంలో కేవలం ఆలయం కట్టే మేస్త్రి లు మాత్రమే ఉండే విధంగా కూలీలతో పనిలేకుండా గ్రామస్థులే రామరామ అంటూ రామనామస్మరణంతో స్వయంగా శ్రమదానంలో పాల్గొంటున్నారు. ఇదే వరవడి గ్రామస్థులు కొనసాగిస్తూ గ్రామంలో ఏ కార్యక్రమాలు చేయాలన్నా కలిసి కట్టుగా చేసుకుపోయే విధంగా గ్రామస్థులంతా ఏకమైయ్యేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామస్థుల సహకారంతో ఆలయం అయోధ్యలో రామమందిరాన్ని పోలే విధంగా నిర్మించుకునేందుకు సాయిశక్తుల పనిచేసుకుంటామని తెలుపుతున్నారు. ఆలయ నిర్మాణంతో పాటు పలు సేవాకార్యక్రమాల్లో కూడా గ్రామస్థులు అంతా ఏకమై గ్రామ అభివృద్ధి చేసుకుంటే ఈ గ్రామాన్ని పలు గ్రామాల ప్రజలు ఆదర్శంగా తీసుకుని అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.



## అంగన్వాడీలకు రూ. 26వేల వేతనం ఇవ్వాలి

**గుడివాడ, మేజర్ న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తలకు కనీసం రూ. 26వేలు జీతం ఇవ్వాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కార్యదర్శి పి రజిని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు గుడివాడ ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల చేస్తున్న ఆందోళనకు ఆమె మద్దతు ప్రకటించి మాట్లాడారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రభుత్వం గ్యాస్ బండలు సరఫరా చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

## జంక్షన్‌లో ఫోటో గ్రాఫర్ గ్రాఫర్స్ వనసమారాధన

**సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావుకు ఘనసన్మానం**





**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** హనుమాన్ జంక్షన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వనసమారాధన ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫోటో కేక్ ను ఫోటో గ్రాఫర్స్ మధ్య కట్ చేశారు. శాలువాతో సత్కరించి పూల దండలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చక్రపాణి విజయ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుగా తాడి రంగారావు ఈ ప్రాంతంలో మంచి పేరు తెచ్చుకున్నారని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ట్రజరర్ ఘంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ సీనియర్ ఫోటో గ్రాఫర్ గా, సీనియర్ జర్నలిస్ట్‌గా ఆయన చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. కళ్ళేపల్లి నారాయణ రావు మాస్టార్ మాట్లాడుతూ పునర్జన్మ పొందిన రంగారావు జన్మదినం జరుపు కోవటం ఆనందంగా ఉన్నాదన్నారు. ఈ కార్యక్రమంలో తాడి రంగయ్య అప్పారావు, అంబళ్ళ వెంకట రంగారావు, మోగంటి కొండా, నిభానుపూడి వాసు ప్రసాద్, పామర్తి శ్రీనివాసరావు, మద్దాల శేఖర్, గార్లపాటి రాజేశ్వరరావు, కర్నికోట చిన్ని, రంగబాబు, కుమార్, వల్లభనేని ప్రభాకరరావు, మణి, రమేష్, కొలపల్లి మల్లేశ్వరరావు, మనోజ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ కార్యాలయంలో వనసమారాధన

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఇరిగేషన్ కార్యాలయంలో ఇరిగేషన్ డి.ఇ రవికిరణ్ ఆధ్వర్యంలో వన సమారాధన మహోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించారు. మంగళవారం కార్తీక బహుళ అమావాస్య తిథిని పురస్కరించుకుని నిర్వహించిన వనసమారాధనలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొని ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించి వన సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్తీక మాసంలో వనాల్లో భోజనాలు నిర్వహించుకోవడం సాంప్రదాయబద్ధంగా సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల యూత్ కన్వీనర్ చింతలపూడి బాలభాస్కర్, ఎఇ పులిగడ్డ వెంకటేశ్వరరావు లతో పలువురు పాల్గొన్నారు.

## 17వ డివిజన్‌లో వై ఏపీ నీడ్స్ జగన్






**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి దేవినేని అవినాష్ ఆదేశాల మేరకు మంగళవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి"(వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమంలో భాగంగా స్థానిక 17వ డివిజన్ పరిధిలోని 79వ సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరిస్తూ అమర్చిన డిస్ప్లే బోర్డుని ఆవిష్కరించి, అనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ఇం టింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో ప్రజాప్రతినిధులు అక్రమ ఇసుక దోపిడీ

**స్థానిక అధికారులే పర్యవేక్షణ**



**వత్సవాయి డిసెంబర్ 12 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో లింగాల గ్రామంలో ప్రకృతి ప్రసాదించిన మునేరు నుండి ఇసుక దోపిడీ జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరించడంలో అధికారులు ప్రధమ స్థానం పొందారని ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో 24 గ్రామ పంచాయతీలుండగా ప్రభుత్వం అరకొర మాత్రమే అభివృద్ధి పనులు చేపట్టారు. అదే అదునుగా చేసుకుని కొందరు ప్రజాప్రతినిధులు ఇసుక అక్రమ దోపిడీ చేసి జేబులు నింపుకుంటున్నారు అనే వార్త ప్రజలు నుండి వినిపించడం విశేషం. సామాన్యుడు గృహ అవసరాల కోసం ఇసుక తోలుకుంటే అక్రమ కేసులు పెట్టి అధికారులు వాళ్ళను ఎన్నో ఇబ్బందులు గురిచేయటం చూస్తూనే ఉన్నాం అనే వార్త ప్రజల్లో వినిపిస్తుంది.అభివృద్ధికి అవసరమైన ఇసుక రవాణా కంటే కూడా గ్రామ నాయకులు అధిక ఇసుక డంపింగ్ చేసుకొని అధిక ధరలకు అమ్ముకొని కాసులు పంట పోగుచేసుకుంటున్నారు. గోపినేనిపాలెం గ్రామంలో గందరగోళం రైతు భరోసా కేంద్రం పేరుతో అక్రమ ఇసుక రవాణా నిర్మాణానికి ఎటువంటి ఆనవాళ్ళు లేని రైతు భరోసా కేంద్రం రైతుల పేరిట వందల ట్రాక్టర్ల సంఖ్యలో ఇసుక అక్రమంగా రవాణా చేసుకుంటున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో పలుచోట్లకు ఇసుక అక్రమంగా తరలిపోతున్న స్పాట్ లో ఉండి కూడా వత్సవాయి ఆర్ఐ పట్టించుకోక పోవటంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు అర్థం కావట్లేదని ఆవేదన చెందుతున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల కనుసన్నల్లో జరుగుతు న్నట్లు స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వత్సవాయి రెవిన్యూ అధికారి ప్రెస్ మీట్ పెట్టి ఈ ఇసుక ఏ ఏ గ్రామానికి ఎందు నిమిత్తము ఎన్ని క్యూసెక్కులు, ఎన్ని ట్రాక్టర్ల అనుమతి ఇచ్చారో ప్రజలకు తెలియజేయగలరని నిజాన్ని తెలపడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు నివృత్తి అవుతాయి అని ప్రజలు అనుకుంటున్నారు.

## అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరిస్తాం



**గుడివాడ, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లన్నిటినీ చంద్రబాబు పరిష్కరిస్తారని టీడీపీ గుడివాడ ఇంఛార్జి వెనిగండ్ల రాము తెలిపారు. గుడివాడ ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తల ధర్నాకు వెనిగండ్ల రాము మద్దతు ప్రకటించి, వారి డిమాండ్లను అడిగి తెలుసుకుని, మాట్లాడారు. సమాజానికి అంగన్వాడీ మహిళలు చేసే సేవలు ఎనలేనివన్నారు. ఎంతో ముందు చూపుతో అంగన్వాడీ వ్యవస్థను చంద్రబాబు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కనీసం వేతనం కూడా ఇవ్వకుండా అంగన్వాడీలతో వైసీపీ ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని ఆగ్రహించారు. జగన్ రెడ్డి పాలనలో వ్యవస్థల మీద గౌరవం లేదని, బాధ్యతగా పని చేసేవారికి గుర్తింపు కూడా లేదన్నారు. ఈ ఆందోళనలో సీపీఎం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై రాజకీయ పార్టీలకు అవగాహన




**గుడివాడ, మేజర్ న్యూస్ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై రాజకీయ పార్టీల నాయకులు, ఓటర్లకు రెవెన్యూ అధికారులు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పద్మావతి మాట్లాడుతూ ఈవీఎంలతో సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. ఓట్లు వేసిన తర్వాత ఈ మిషన్లను భద్రపరచడం కూడా తేలికవుతుందన్నారు. ఈ సందర్భంగా ఈవీఎంల వినియోగాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, తహశీల్దార్ ఆంజనేయులు, ఎలక్షన్ డీటీ సూకరాజు, అధికారులూ, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడా ముఖ్య ఉద్దేశం



**నందివాడ మేజర్ న్యూస్:** నందివాడ మండల పరిషత్ కార్యాలయం లో ఆడుదాం ఆంధ్రా క్రీడా ప్రోగ్రాం సంబంధించి క్రీడా సామాగ్రిని యం.పి.పి పెయ్యల ఆదాం చేతుల మీదగా మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆదాం మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీ నుండి అన్ని గ్రామాల్లో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ,కోకో,పలు విభాగాలు పోటీలు నిర్వహించి ప్రతిభవంతులైన క్రీడాకారులను కనుగొని వారిని పెద్ద పెద్ద వేదికలకు పరిచయం చెయ్యడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వై.సి.పి నాయకులు కందుల నాగరాజు, ఎండిఓ.వి. యస్. నాగేశ్వరరావు,ఎమ్మార్వో భవన్నారాయణ, ఇఓ.పిఆర్డి జి.శ్రీనివాసరావు మండల పరిషత్ కార్యాలయ ఏవో కే.వి కోటేశ్వరరావు,యం.ఇ.ఓ.2 డేవిడ్ రత్నరాజు,జెడ్పి.హెచ్ స్కూల్ పి.డి జే.శ్రీనివాస్,, పంచాయితీ కార్యదర్శిలు,తదితరులు పాల్గొన్నారు.


## టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, కొల్లిపర(మం), పిడపర్రు (గ్రా) యందు గల శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానములో క్రింద తెలిపిన పనులకు గాను రిజిస్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను టెండరు షెడ్యుల్సును ది.13-12-2023 నుండి ది.28-12-2023 సాయంత్రం గం.4-00లు వరకు మా కార్యాలయములో పొందవచ్చును. టెండరు ధరకాస్తుతో పాటు టెండరు ధరావత్తు డి.డి. గాని నగదు చెల్లించి రసీదును గాని జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు ది.28-12-2023 ఉదయం 12-00లు వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం గం.4-00 లుకు సీల్డు టెండర్లును కార్యనిర్వహణాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు సత్రము కార్యాలయము పనిదినములలో సంప్రదించగలరు.

| పని పేరు | అంచనావిలువ | టెండరుధరావత్తు | టెండరు షెడ్యులు ఖరీదు | పని పూర్తిచేయు కాలము |
|---|---|---|---|---|
| 1.దేవస్థాయమునకు పెయింటింగ్ వేయుట కొరకు | రూ.4,00,000/- | రూ.4000/- | రూ.500/- | 1 |

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

## గుడివాడ సీసీఎస్ ఎస్ఐగా స్వామిదాసు నియామకం

**నేరస్థులకు చట్ట ప్రకారం శిక్షపడేలా కృషి చేయాలని సూచించిన ఎస్పీ.**



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ సీసీఎస్ ఎస్ఐగా ఎస్ స్వామిదాసు నూతనంగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ జాషువాని పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నేర నియంత్రణకు కృషి చేయాలని, ప్రతి కేసును క్షుణ్ణంగా దర్యాప్తు జరుపుతూ, నేరస్థులకు చట్ట ప్రకారం శిక్షపడేలా కృషి చేయాలని ఎస్పీ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీసీఎస్ ఎస్ఐకి సూచించారు.

## స్వామి వారి ఉంజల్ సేవ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో స్వామి వార్లకు ఉంజల్ సేవోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో కార్తీక బహుళ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం స్వామి వారికి ఉంజల్ సేవా మహోత్సవాన్ని అర్చక స్వామి దివి అప్పలాచార్యుల ఆధ్వర్యంలో ఉంజల్ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. టిటిడి వేదపాఠశాల ఉపన్యాసకులు వేదాంతం భట్టాచార్యులు వేదపారాయణం చేయగా పెద్ద సంఖ్యలు భక్తులు పాల్గోని ప్రత్యేక పూజలు అలంకారాలు నిర్వహించారు. విష్ణుసహస్ర నామస్తోత్ర పారాయణం భక్తులు సామూహికంగా చేశారు. కార్యక్రమంలో దివి బాలకృష్ణామాచార్యులు, దివి రఘు, దివి నరసింహామూర్తి, దివి వాసుదేవ కృష్ణ తదితరులు పాల్గోనగా భక్తులకు తీర్ధప్రసాదాలను అందచేశారు.

## ఎమ్మెల్సీ చిరంజీవికి ఘన సన్మానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎం.ఎల్.సి చిరంజీవిని జనసైనికులు ఘనంగా సన్మానించారు. మంగళవారం అవనిగడ్డలో జరిగే డి.ఎస్.సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ డి.ఎస్.సి అభ్యర్థులు రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ఎం.ఎల్.సి చిరంజీవి విచ్చేశారు. ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఆధ్వర్యంలో ఇంటి వద్ద గల కార్యాలయానికి చిరంజీవి విచ్చేసిన సమయంలో దుసాలువా పూలబోకెలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గుడివాక రామాంజనేయులు, మాదివాడ కుటుంబరావు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు లంక భూముల పట్టాలు పంపిణీ



**కంచికచర్ల మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపేట గ్రామంలో లంక భూముల పట్టాల పంపిణీ ఇన్‌ఛార్జి కలెక్టర్ సంపత్ కుమార్ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు చేతుల మీదుగా మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగతంలో లంక భూములు క్రయవిక్ర యాలు చేయకూడదని నిబంధన ఉండేది అని తెలిపారు. ప్రస్తుతం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ నిబంధన సడలించి ఆ భూములు తనకా పెట్టుకోటానికి కానీ, ఇతరులకు అమ్ముకోవటానికి అవకాశం కల్పించింది అని తెలిపారు. ఇప్పటికే సుమారు 6 లక్షల పట్టాలు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ పట్టాలు పంపిణీ చరిత్రలో లేదని ఇది జగన్ అన్న ప్రభుత్వం పేదలకు అందించువరమన్నారు. రానివారికి కూడా దశల వారిగా పంపిణీ చేస్తారని ఎమ్మెల్యే చెప్పారు.

## పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది



**గన్నవరం, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం తెంపల్లిలో ఇటీవల కురిసిన మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి గ్రామ సర్పంచ్ కొలుసు శిరీష పరిశీలించారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన పంట వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరమన్నారు. పంట నష్టపోయిన ప్రతిరైతు గ్రామంలోని రైతుభరోసా కేంద్రం వద్ద వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

# రహదారులపై ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రహదారులపై ఉన్న ధాన్యాన్ని వెంటనే వాహనాలు ఏర్పాటు చేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం సేకరణ, ఓటర్ల జాబితా సవరణ, లంక భూముల పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులపై రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారని, రెండు లేదా మూడు రోజులు అవగానే ఆ ధాన్యాన్ని వాహనాలకు ఎక్కించి ఆన్లైన్ ద్వారా మ్యాపింగ్ చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యాన్ని ఎక్కువ రోజులు రహదారులపై ఆరబెట్టుకోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఆరబెట్టుకున్న ధాన్యాన్ని తరలించేందుకు వాహనాలు లేవని, ఎవరు పట్టించుకోవడంలేదని ఆరోపణలు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. వాహనాల కొరత ఎట్టి పరిస్థితుల్లో రాకూడదని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు, వీఆర్వోలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి రైతులతో మాట్లాడాలని, ధాన్యం ఎలాగుంది విచారించాలని, వారికి ధైర్యం చెప్పి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా కల్పించాలన్నారు. మిచౌంగ్ తుఫాను వలన దెబ్బతిన్న పంటల నష్టం వివరాలను ముమ్మరంగా ఎన్యుమరేషన్ చేపట్టి 18వ తేదీ కల్లా పూర్తి చేయాలన్నారు. ఆ వివరాలను 22వ తేదీ వరకు రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కోసం అందుబాటులో ప్రదర్శించాలన్నారు. తుఫాను కారణంగా మొదట్లో ఆఫ్లైన్లో వాహనాలను మిల్లులకు కేటాయించడం జరిగిందని, ఇకపై ఆన్లైన్లో మాత్రమే మిల్లులను మ్యాపింగ్ చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9వ తేదీ వరకు స్వీకరించిన వివిధ రకాల దరఖాస్తుల వివరాలను తెలియజేస్తూ బిఎల్ఓల నుండి ధ్రువీకరణ పత్రం వెంటనే పొందాలన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు చేర్పుల కోసం వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. లంక భూముల ఈ కే వై సి చేయడంలో నాగాయలంక వెనుకబడి ఉందని ఇకనైనా పురోగతి సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఉయ్యూరు ఆర్డీఓ డి రాజు, మచిలీపట్నం గుడివాడ ఆర్డీవోలు ఎం వాణి, పద్మావతి, డిఎస్ఓ పార్వతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, తహసీల్దారులు కమిషనర్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్



**వత్సవాయి డిసెంబర్ 12 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మంగొల్లు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డు ఆవిష్కరణ అనంతరం ఉదయభాను మాట్లాడుతూ మిచాంగ్ తుఫాను వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని అయన తెలిపారు.తేమశాతంతో పనిలేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మిల్లర్లకు కూడా సూచించినట్లు ఆయన చెప్పారు. ఇవన్నీ పక్కనపెట్టి కొన్ని పత్రికలు ముఖ్యమంత్రి పై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు.పచ్చపత్రికలు జగన్ పై విషం చిమ్మడం అలవాటు అయిందన్నారు. తప్పుడు రాతలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అయన విమర్శించారు. వరదలు ఒక్క మన ప్రాంతానికే పరిమితం కాలేదని రాష్ట్రమంతా వచ్చాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో కాకుండా సైకిల్ పై తిరుగుతారా? అని అయన ప్రశ్నించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో కూడా పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటానని మరోసారి అయన స్పష్టం చేశారు. ఏది ఏమైనా రాష్ట్రంలో ప్రజలకు మంచి చేసేది వైయస్సార్ సీపీ ప్రభుత్వమే అని ఆయన అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతమేర లబ్ధి జరిగిందో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంపిపి కొలుసు రమాదేవి, జడ్పీటీసీ సభ్యురాలు యేశపోగు దేవమణి, మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకరరావు, గ్రామ పార్టీ నాయకులు, సొసైటీ అధ్యక్షులు సామినేని లక్ష్మి నారాయణ, వైయస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 'ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం నగర పాలక సంస్థ, 40వ డివిజన్‌కి సంబంధించి శ్రీ పాద కల్యాణ మండపంలో జరిగిన "ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో యువ నాయకులు పేర్ని కృష్ణ మూర్తి, నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ శీలం భారతి, మండల కన్వీనర్ మేకల సుబ్బన్న, 40వ వార్డు ఇంచార్జ్ పాండురంగారావు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# మహిళలపై దాడులు, అత్యాచారాలు విపరీతంగా పెరిగాయి

### జిల్లా తెలుగు మహిళా నేత ఉషారాణి



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు, కిడ్నాప్లు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాద్ (చిన్ని) కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఉషారాణి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మహిళలకు రక్షణ కల్పించడంలో, మహిళలకు భద్రత కల్పించడంలో, మహిళలు హక్కుల్ని కాపాడటంలో జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. మహిళలపై దాడులు అఘాయిత్యాలు, బలవంత మరణాలు,గృహహింస కేసులు, చిన్నారులపై లైంగిక వేధింపులు, వీటన్నిటిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆరో స్థానంలో ఉందని, కేంద్ర ప్రభుత్వ నివేదికలు చెబుతున్నాయని,మహిళలు రక్షణ కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామని పెద్ద ఎత్తున ప్రచారం చేసిన వైసీపీ ప్రభుత్వం, దిశ చట్టం ద్వారా దిశ పోలీస్ స్టేషన్ ద్వారా ఎంత మందికి రక్షణ కల్పించారని,ఎంతమందిని శిక్షించారో చెప్పే ధైర్యం, ఈ ప్రభుత్వానికి ఉందా అని ఆమె విమర్శించారు.ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన మహిళల్ని కాపాడటానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయించడం లోనూ, మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంలోనూ, మహిళలు పెట్టిన కేసులు మీద వేగవంతమైన విచారణ చేయించడంలోనూ పూర్తిగా వైఫల్యంతో ఈ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్భాటపు ప్రచారాలకు ఇచ్చే ప్రాధాన్యత ఊకదంపుడు ఉపన్యాసాలకు ఇచ్చే ప్రాధాన్యత మహిళల్ని రక్షించడానికి, మహిళల హక్కులను కాపాడటానికి ఇవ్వలేదని ఆమె తెలిపారు. ప్రతిపక్ష పార్టీల మహిళలపై అసభ్యకరమైన పోస్టులతో సోషల్ మీడియాలో కించపరుస్తూ, అవహేళన చేస్తూ,వ్యక్తిగత జీవితాన్ని బహిరంగ పరుస్తూ పోస్టులు పెడుతూ ఉంటే,వీటిన అరికట్టమని అనేకసార్లు హోం మంత్రి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి అనేక వేల మంది మహిళలు తీసుకువెళ్లిన, వాటి మీద చర్యలు తీసుకోవడానికి మాత్రం, ఈ ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపలేదని ఆవిడ పేర్కొన్నారు. స్వయానా తాడేపల్లి ముఖ్యమంత్రి ప్యాలెస్ కు కూత వేటు దూరంలో మహిళపై మానభంగం జరిగిందని, నెలలు గడుస్తున్న ప్రధాన ముద్దాయిని పట్టుకోవడానికి ఇంతవరకు ప్రభుత్వానికి, పోలీస్ శాఖకు సమయం దొరకలేదా? ఇదేనా మీరు మహిళలకు ఇచ్చే రక్షణ అని ఆవిడ విమర్శించారు పోలీస్ స్టేషన్లో వివిధ రూపాల్లో మహిళలపై జరుగుతున్న దాడులు గురించి, అత్యాచారాల గురించి వేలకు వేలుగా కేసులు నమోదవుతున్న,వాటిని పరిష్కారం చేయడానికి ఎందుకు ఆలస్యం అవుతుందో,బాధిత మహిళలకు ఎందుకు న్యాయం చేయలేకపోతున్నారని,ఈ ప్రభుత్వం మహిళలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.మహిళలకు రక్షణ కల్పించాలని,మహిళా హక్కుల్ని కాపాడలేని,బాలికలపై లైంగిక వేధింపులు నివారించలేని, ఈ వైసీపీ ప్రభుత్వానికి మహిళా లోకం గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండాలని, మహిళా వ్యతిరేకి జగన్ మోహన్ రెడ్డిని, ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టడానికి ఆంధ్ర రాష్ట్ర మహిళలకు మొత్తం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలుగు మహిళా నాయకులు మద్దాల రుక్మిణి, గరిమెళ్ళ రాధిక, ముప్పా విజయ, మాదల సత్య, సయ్యద్ గౌస్య, నాగరత్నం,కె.భవాని, అమిత, కె.అనురాధ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించండి : జయ ప్రకాష్ నారాయణ వల్లూరి



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై నగర కమిషనర్ చేకూరి కీర్తి గారిని కలిసి వినతి పత్రం సమర్పించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, గుంటూరు పశ్చిమ అసెంబ్లీ కన్వీనర్ వల్లూరు జయప్రకాష్ నారాయణ, తూర్పు అసెంబ్లీ కన్వీనర్ శనక్కాయల ఉమాశంకర్ మరియు బిజెపి నేతలు... వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ నగరంలో కుక్కల బెడదా ఎక్కువ గా ఉన్నది అని, మంచి నీరు కలుషిత నీరు గా సరఫరా అవుతుంది అని, బస్సు షెల్టర్లు తీసివేశారని, రోడ్లు గుంతలు మయం అయ్యాయి, దోమలు బెడదా మరి ఎక్కువ గా ఉన్నదని, ఆవులు వాటి స్థావరాల్లో కంటే రోడ్ల మీద ఎక్కువగా ఉంటున్నాయని వాటికీ గోశాలలు ఏర్పాటు చేయాలనీ నగరంలో తాగునీటి సరఫరా మురుగు నీటిపారుదల వ్యవస్థలను తక్షణమే మెరుగు పరచాలని దోమల బెడదను నివారించాలని నగరంలోని మౌలిక వసతులను పరిష్కరించాలని కోరారు విటన్నిటి సమస్యలపై చర్యలు తీసుకోవాలని వారిని కోరగా కమిషనర్ గారు విటన్నిటి గురించి సమస్య లు పరిష్కారం చేస్తానని అన్నారని తెలిపారు. తూర్పు అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ మాట్లాడుతూ.. పాత గుంటూరులోని హిందూ స్మశాన వాటికకి నిధులు మంజూరు చేసిన స్మశాన వాటికలో ఇంకా ఏం పనులు స్టార్ట్ చేయకుండా ఉంచారు . స్మశాన వాటికలో నీటి సదుపాయము లేకుండా చాలా ఇబ్బంది పడుతున్నారు మరియు దహన సంస్కారాలు చేసుకునే భావన సదుపాయాలు ఇంకా ఏర్పాటు కూడా చేయలేదు. అదేవిధంగా ఎలక్ట్రికల్ బార్నల్ మిషన్ కూడా ఇంకా ఏర్పాటు చేయలేదు మరియు రోడ్లు సదుపాయాలు లేకుండా ఇబ్బంది పడుతున్నారు. ఇవన్నీ వసతులు సమకూర్చిన యెడల 2,3,4,5,7,8వ వార్డ్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పనులు జరిగే విధంగా చూడాలని కోరుచున్నాము.అదేవిధంగా ముస్లిమ్స్ కి ఎంతో ఉపయోగపడే లాల్ జాన్ బాషా షాదీ ఖానా అని డెవలప్ చేయడానికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాము ఆ షాదీ ఖానా వల్ల పేద ముస్లింలు ఎంతోమంది ఇక్కడ ఫంక్షన్స్ చేసుకోవడానికి వీలు కలుగుతుంది సరైన సదుపాయాలు లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారు.బ్రహ్మానంద రెడ్డి స్టేడియం ఎంతోమంది క్రీడాకారులకు ఉపయోగపడుతుంది ఇప్పుడున్న పరిస్థితుల్లో అక్కడ కనీసం సౌకర్యాలు లేక ఉదయం వాకింగ్ చేసుకునే వాళ్లకు కూడా వీలు లేకుండా గ్రౌండ్ అంతా నీళ్లల్లో మునిగిపోయి ఉంది అదేవిధంగా అక్కడ కనీస సౌకర్యాలు లేకుండా అక్కడికి వచ్చే క్రీడాకారులు చాలా ఇబ్బంది పడుతున్నారు కనీసం అక్కడ సరైన సౌకర్యాలు కల్పించి అది అందరికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా వీటన్నిటికీ నిధులు మంజూరు చేసి పనులు జరిగే విధంగా చూడాలని కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.. కమిషనర్ ను కలిసిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు నేరళ్ళ మాధవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, ఉపాధ్యక్షులు పద్మనాభం, బండ్లమూడి సుగుణ, మార్కెట్ యార్డ్ సెల్ కన్వీనర్ రాయ నాగేశ్వరావు, ఏడు కొండలు గౌడ్, రమాదేవి, అంకాల శ్రీనివాస్ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దేశవ్యాప్తంగా గుర్తింపు

తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్ (అంబేద్కర్ నగర్) పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య ప్రమాణాలు పాటించ దంలో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా బుర్రముక్కు వేణుగోపాలస్వా మి రెడ్డి, ఈదులమూడి డేవిడ్ రాజు ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాll మానస మంజరి మరియు వైద్య సిబ్బందిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి డాఽ మానసమం జరి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆర్కే ఆరోగ్య కేం ద్రం అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు నగర పాలక సంస్థ నిధులతో కార్పొరేట్ స్థాయిలో నిర్మిం చడమే కాకుండా తన వ్యక్తిగతంగా ఆర్థిక సహ యం చేసి మాకు ఎంతో అండగా నిలిచార న్నారు. మా ఆరోగ్య కేంద్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి సహకరించిన ఎమ్మెల్యే ఆర్కే కి నా తరపున మరియు మా సిబ్బంది తరుపున హృదయ



పూర్వక ధన్యవాదాలు అని అన్నారు. నాయకులు వేణుగోపాలస్వామి రెడ్డి, డేవిడ్ రాజు మాట్లాడుతూ తాడేపల్లి పట్టణంలోని ఈఆరోగ్య కేంద్రం నిర్మాణమునకు స్థలమును ఎంపిక చేసి ప్రభుత్వ నిధులే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ నిధులను అదనంగా కేటాయించడంతో పాటుగా వ్యక్తిగత ంగా సహాయం చేసి ప్రోత్సహించిన స్థానిక శాసన సభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి కు ఈ ప్రాంతంలో ఎల్లప్పుడూ గుర్తుండిపోయే విధంగా ఒక మైలురా యిలాగా ఏర్పాటు చేసినందుకు గాను స్థానిక వైద్యాధికారి, సిబ్బంది పేదప్రజలకు వారి సేవలను విస్తృతస్థాయిలో చేస్తూ ఈ అవార్డు రావడానికి కారణమైనం దుకు వారిని కొనియాడుతూ అభినం దనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ ఆసుపత్రి అభివృద్ధికి తమ వంతుగా మా సహాయ సహకారాలు అందిస్తా మని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మేడా వెంకటేశ్వరరావు (పండు), చిన పోతుల దుర్గారావు, కురుబర రమేష్, జీలగ పెదగాలయ్య, కుంచాల శ్రీనివాస రావు, సుభాని బేగ్, అడిపి యాకోబు మరియు స్టాఫ్ నర్స్ అనూష, డీఈవో అనిల్, హెచ్ వి ఏ ఎన్ ఎం లు ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యలో ప్రతిభను కనపరిస్తేనే రాణింపు : శేఖర్ చంద్ర



గుంటూరు, మేజర్ న్యూస్ : విద్య అంటే మార్కు లు, ర్యాంకులు ఉదయం నుండి రాత్రి వరకు స్కూల్, ట్యూషన్ అని భావించి పిల్లలను విపరీత మైన ఒత్తిడికి గురి చేయటం కాదని సి బి ఎస్ సి విజయవాడ ఆఫీసర్ శేఖర్ చంద్ర అన్నారు ప్రొడిజీ విద్యాలయం ఆరవ వార్షికోత్సవ సందర్భంగా మం గళవారం జరిగిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో ఉన్న ఆలోచన విధానం మార్పి.... విద్య అంటే మానసిక, శారీరక, సాంస్కృతిక సామాజిక వికాసం అనే భావన పిల్లల్లో కలిగించాల న్నారు. వారికి ఒత్తిడి లేని జ్ఞానాన్ని అందించ^డం. ఎంతో ముఖ్యమన్నారు. వారిని వాస్తవ ప్రపం చానికి అను గుణంగా తీర్చిదిద్దామని చెప్పారు.. సమాజంలో ఎంతో గుర్తింపు పొందిన ప్రొడిజి విద్యాలయ్ లో ఆరవ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరగ టం ఎంతో ఆనందకరమన్నారు.. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన సిబిఎస్సి విజయ వాడ రీజనల్ ఆఫీసర్ శేఖర్ చంద్ర" జ్యోతి ప్రజ్వ లనతో కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం పాఠశాలలో నూతనముగా నిర్మించిన ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియాన్ని ప్రారం భించారు. తరువాత అకడమిక్ టాపర్స్, వివిధ క్రీడలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులు, ఐఐటి లిఖిష, ప్రథమ స్థానంలో నిలిచిన ఎల్లో హౌస్ విద్యార్థులు, ఉపా ధ్యాయులు, ఐటిసి నిర్వ హించిన "పేపర్ ఫ్రై వేస్ట్ రీ సైక్లింగ్" కార్యక్ర మంలో విజేతలుగా నిలిచిన విద్యా ర్థులు ముఖ్య అతిథి చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రా లు అందజేశారు. ముఖ్య శేఖర్ చంద్ర మాట్లాడు తూ "ప్రొడిజి విద్యార్థులు యాంక రింగ్,, సాంస్కృ తిక ప్రతిభ, క్రమశిక్షణ తనను ఎంతగానో ఆకట్టు కున్నాయన్నారు. గ్రామీణ ప్రాం తానికి చెందిన విద్యార్థులకు 21వ శతాబ్దానికి చెందిన అంతర్జా తీయ స్థాయి విద్యను అందిస్తూ ఇంత గొప్పగా తీర్చి దిద్దుతున్న ప్రిన్సిపల్ కరస్పాం డెంట్ శ్రీనివా సరావు, సూర్య కుమారి గారిని అభినందించారు. కార్యక్రమాన్నితమ మాటల ప్రవాహంతో ఆసాంతం రక్తి కట్టించిన ప్రధాన వక్తలు (యాంకర్స్) బాల భార్గవి (ఇంగ్లీష్ హెచ్ ఓ డి), ప్రియాంక (కో కరిక్యులర్ ఇంచార్జ్), పి. శశి(10వ తరగతి), డి. రాజ్య లక్ష్మి(10వ తరగతి), ఎస్. కె. నసీమ(10వ తరగతి) వై.భవిష్య(9వ తరగతి) లను అభినం దించారు. కార్యక్రమంలో భాగంగా నర్సరీ, ప్రీ ప్రైమరీ విద్యార్థుల మాటలు, నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ శ్రీనివాస రావు మాట్లాడు తూ.... విద్యార్థుల లక్ష్యాలు ఎప్పుడు పెద్దవిగా ఉం డాలని, భవిష్యత్తులో తాము ఏ రంగంలో నిలబడిన ఆ రంగంలో అత్యున్నత స్థాయిలో నిలబడాలని సూచించారు. ఒక విద్యార్థి ఏ అంశంలో అయిన సరైన ప్రతిభ కనబరచిన సమయంలో ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను నిరుత్సాహ పరిచేలా కాక ప్రోత్సహించేలా మాట్లాడాలి అని సూచించారు ఈ వార్షికోత్సవం ఇంత ఘన విజయం సాధించడానికి ఎంతో కృషి చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందాన్ని, విద్యార్థిని విద్యార్థులను, నాన్ టీచింగ్ స్టాఫ్ ను, నిర్వాహకులు అభినందించారు.

# కర్పూర హారతిలో పాల్గొన్న డాక్టర్ శివకుమార్ దంపతులు



పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : పొన్నూరు మండల పరిధిలోని కట్టెం పూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబా సమేత సుందర మల్లికా ర్జున స్వామి దేవస్థానం నందు ఈ రోజు కార్తీక సోమవారం చివరి రోజు సందర్భంగా కర్పూర హారతి కార్యక్ర మంలో కీర్తి హాస్పిటల్ ప్రముఖ వైద్యు లు డాక్టర్ శివకుమార్ దంపతులు పాల్గొని కర్పూర హారతి నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి ఈ కర్పూర హారతిని తిలగించడం చాలా ఆనందదాయకంగా ఉంది అని కట్టెంపూడి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కీర్తి హాస్పిటల్ డాక్టర్ శివకుమార్ దంపతులను గ్రామ ప్రజలు దుశాలలతో సన్మానించడం జరిగిందని ఆలయ కమిటీ వెల్లడించారు.

# అర్హులైన యువత ఓటు హక్కు పొందాలి : తహసిల్దార్ శ్రీకాంత్




పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : 19 సంవత్సరాలు దాటిన యువత తప్పని సరిగా ఓటు హక్కు పొందాలని పొన్నూరు తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ అన్నారు. సోమవారం వివిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ డబ్ల్యూ ఈఈపి వై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు వినియోగం, ఓటు ఎలా వేయాలి తదితర అంశాలను వివరించారు. ఓటు హక్కు ద్వారా దేశానికి, రాష్ట్రానికి మంచి నాయకుడిని ఎన్నుకోవటంలో యువత పాత్ర ప్రాధాన్యమై నదని తెలిపారు. ఎలక్షన్ డిటి ఫణి కుమార్ పాల్గొన్నారు.

# ఆరోగ్య సిబ్బంది కి అవగాహన



పొన్నూరు టౌన్ మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలోని ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు మంగళవారం సాంబశివ నగర్ పిహెచ్సిలో అవగా హన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ హరిబాబు పాల్గొని వార్డుల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య విషయాలు అడిగి తెలుసు కో నమోదు చేయాలని డెంగ్యూ, మలేరియా రోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం ఉద్దేశాన్ని నూరు శాతం అమలు చేసేందుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు.

# చర్మకారుల రుణాలకై వినతి



తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ చిన రాయుడును మంగళ వారం రాష్ట్ర చర్మకారు సేవా సంఘం అధ్యక్షులు బుల్లా రాజారావు కలసి చర్మ కారులకు రుణాలు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజే శారు. మంగళగిరి నియోజకవర్గంలోని 250 మంది చర్మ కారులు, డప్పు కళాకారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఋణము మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్మకార సంఘం ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు జిల్లాల ప్రధాన కార్యదర్శులు బట్టపర్తి రాజు, శ్రీమతి కొరిటపాటి పావని, సంఘం నాయకులు శ్రీమతి నన్నెపాగ ప్రశాంతి, బేతపూడి సోను తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జిల రాక.. వైసీపీలో కాక

(మొదటిపేజీ తరువాయి)

సిట్టింగ్ ఎమ్మెల్యేలపై అసంతృప్తి, వ్యతిరేకత ఎక్కువగా ఉండడంతో ఇ నిర్ణయం తీసుకున్నారు. ఈసారి మంగళగిరి స్థానాన్ని బీసీలకు కేటాయించాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకోవడంతో అక్కడున్న సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తన పదవికి, పార్టీ పదవికి రాజీనామా చేయడంతో కలకలం చెలరేగింది...

అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి.. అధికార వైసీపీ, ప్రతిపక్ష తెదేపా, జనసేన పార్టీలు ఎవరి వ్యూహాలకు వాళ్లు పదును పెడుతున్నారు. ప్రతిపక్షాల కన్నా అధికార పార్టీ ఒక అడుగు ముందుకు వేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు నియోజకవర్గాలకు సమన్వయకర్తల నియమించి సమరానికి సై అంటూ సవాల్ విసిరింది. ఇదిలా ఉండగా వైసీపీలు సమన్వయ కర్తల నియామకం ఆ పార్టీలో అగ్గి రాజేస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. కొన్నిచోట్ల సమన్వయకర్తలుగా కొత్త వ్యక్తులను వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ రంగంలోకి దింపారు. దీంతో మిగతా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గుబులు గుబులుగా ఉన్నారు. టికెట్ దక్కుతుందో లేదో తెలియక ఆందోళన లో ఉన్నారు. గుంటూరు జిల్లాలో అధినేత చేసిన మార్పులు చూస్తే మిగతా జిల్లాల్లో ఉన్న వైసీపీ నాయకులకు ముచ్చెమటలు పడుతున్నాయి... తొలి విడతగా అధికార వైసీపీలో 11 నియోజకవర్గాల సమన్వయకర్తల మార్పుతో ఆ పార్టీలో అసంతృప్తి భగ్గుమంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు చింత సన్నిహితుడు గుంటూరు జిల్లా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే పదవితో పాటు పార్టీకీ రాజీనామా చేశారు. దీంతో వైసీపీలు అలజడి మొదలైంది. వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా సీఎం పావులు కదుపుతున్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఎంతమంది ఎమ్మెల్యేల నైనా సర్వే లు, ఆయన వద్ద ఉన్న సమాచారం మేరకు మార్చడానికి కూడా సీఎం జగన్ వెనకాడబోడని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వ్యవహారంలోనే తేట తెల్లమవుతోంది. జిల్లాల ఎల్లలు దాటించి కూడా కొత్త అభ్యర్థులను ఇన్చార్జులుగా నియమించారు. ఊహించని విధంగా ఈ నియామకాలు ఉన్నాయి.

**ముగ్గురు మంత్రులకూ స్థానచలనం కల్పించారు.**

ఇన్‌ఛార్జుల ప్రకటనతో పార్టీలో విభేదాలు.భగ్గుమన్నాయి. తొలి విడతగా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల. సోమవారం పార్టీకి, తన పదవికి రాజీనామా చేసి కలకలం రేపారు. కొత్త ఇన్చార్జిల నియామకంతో వచ్చిన వ్యతిరేకతలను తప్పించుకునేందుకు వైసీపీ అధినాయకత్వం సర్దుబాటు యత్నాలు. ప్రారంభించింది.

**ఐ-ప్యాక్ సర్వేతో ముంచుతున్నారు.. వైసీపీలో సమన్వయకర్తల సమరం**

ఈ 11 సీట్లలో సమన్వయకర్తల మార్పు వెనుక మతలబు ఏమిటో అర్థం కాక పలువురు నేతలుసతమతమవుతున్నారు.. ఎవరికి అంతుబట్టని ఆంతర్యం ఏమిటంటే జిల్లాలను దాటించి మరీ ఇప్పుడు కొందరిని సమన్వయకర్తలుగా నియమించిన తీరే ఇందుకు నిదర్శనమంటున్నారు. వచ్చే ఎన్నికల్లో, ఆర్థిక, అంగ, అర్థ బలంతో పాటు పార్టీ క్యాడర్ అండదండలు పుష్కలంగా ఉన్నవారే ఎన్నికల్లో విజయం సాధిస్తారనటంలో ఎలాంటి సందేహం లేదు. తెలంగాణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తగా సిటింగ్‌లలో భారీ మార్పులకు వైసీపీ అధినేత తెరతీశారనీ చెబుతున్నారు.. మంత్రులు, సిటింగ్ ఎమ్మెల్యేలు, పార్టీ సమన్వయకర్తలపై అసంతృప్తి తీవ్రస్థాయిలో ఉన్న నియోజకవర్గాల్లో మార్పుచేర్పులు చేస్తున్నారు. ఇందులో కొందరికి ఉద్వాసన పలుకుతుండగా.. మరికొందరిని మరో నియోజకవర్గానికి, కొందరినైతే వేరే జిల్లాకే మార్చేస్తున్నారు. దీనికి పార్టీ అధినాయకత్వం పెట్టుకున్న పేరు 'సామాజిక సమీకరణాలు'. ఐ-ప్యాక్ చేసిన సర్వేల ఆధారంగా ఆయా నియోజకవర్గాల్లో ఏ సామాజికవర్గాన్ని బరిలోకి దించితే బాగుంటుందనే లెక్కలేసుకుని మారుస్తున్నారు. 'స్థానిక పరిస్థితులు అవగాహన లేని ఐ-ప్యాక్ చేసే సర్వేలు, చెప్పే థియరీలతో ఇష్టానుసారం మార్చేస్తున్నారు. కొత్తగా నియమిస్తున్న వారికి మేం మద్దతివ్వకపోతే నెల రోజుల్లో ఇవన్నీ రివర్స్ కావాల్సిందే'. ప్రజా వ్యతిరేకతతో, ఓటమి తప్పదనే.. మంత్రులకూ స్థాన చలనం కలిగించినట్టు తెలుస్తోంది. వీరిలో చిలకలూరిపేట ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడుదల రజిని అక్కడి నుంచి తప్పించి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించారు.

దీంతో ఈ నియోజకవర్గ వైసీపీ నాయకులు పార్టీ అధినేత జగన్ నిర్ణయాన్ని బాహాటంగా విమర్శించ లేకపోయినా లోలోన అగ్గి మీదగుగ్గిలమవుతున్నారు. ఈ సీటుని ఆశిస్తున్న వైసీపీలో చేరిన. అదే నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దాల గిరికి ఇక టికెట్ దక్కనట్లేదని రజనీ నియామకాన్ని బట్టి అవకతమవుతోంది. ఈ నియోజకవర్గంలో కోసం ప్రయత్నిస్తున్న పలువురు నేతల ఆశలపై అధినేత నీళ్లు చల్లారు.. యర్రగొండపాలెంలో ఆదిమూలపు సురేష్, చిలకలూరిపేటలో విడదల రజిని, వేమూరులో మేరుగు నాగార్జునకు వ్యతిరేకత ఎక్కువగా ఉందని ఐప్యాక్ టీం తన సర్వే రిపోర్ట్ లో వెల్లడించినట్లు తెలుస్తోంది.. వచ్చే ఎన్నికల్లో వారు పనిచేస్తున్న నియోజక వర్గాల్లో విజయావకాశాలు లేవన్నది సర్వే సారాంశం. ఐ-ప్యాక్ సర్వే ఫలితాల ఆధారంగా ఈ ముగ్గురిని మార్చారంటున్నారు. ఇప్పుడు సురేష్‌ను కొండపికి, రజినిని గుంటూరు పశ్చిమకు, నాగార్జునను సంతనూతలపాడుకు మార్చారు. రజినిని మార్చడంతో ఖాళీ అయిన చిలకలూరిపేటలో కాపు సామాజికవర్గానికి చెందిన మల్లెల రాజేష్ నాయుడును సమన్వయకర్తగా నియమించారు. ఆయన తల్లి గతంలో కార్పొరేటర్‌గా పనిచేశారు.

**మద్దాలి టికెట్ లేనట్లేనా.!**

గుంటూరు పశ్చిమలో 2019లో తెదేపా ఎమ్మెల్యేగా గెలిచి కొన్ని నెలలకే ఆ పార్టీని వీడి వైసీపీ మద్దతు ప్రకటించిన మద్దాలి గిరిధర్ అప్పటి నుంచి ఆ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు మద్దాలికి మొండిచేయి చూపారు. దీంతో ఆయన పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా మారిందని. ఆయన అనుయాయులు వాపోతున్నారు. పార్టీలు మారితే భవిష్యత్తు ఉండదు అనే సత్యం ఇప్పటికైనా బోధపడి ఉండాలి.

**కొండపిలో పనిచేసిన వ్యక్తిని మార్చి మంత్రికి**

కొండపిలో పార్టీ సమన్వయకర్త అశోక్‌బాబును ఇప్పుడు బాపట్ల జిల్లా వేమూరుకు మార్చారు. ఇన్నాళ్లుగా కొండపిలో పార్టీని బలోపేతం చేసుకుంటుంటే ఇప్పుడు హఠాత్తుగా మరోచోటికి వెళ్లమంటే ఎలా అని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రేపల్లెలో మోపిదేవికి చెక్..!**

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని రేపల్లెకు చెందిన రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ ఎంపీగా ఉన్నప్పటికీ రేపల్లె నియోజకవర్గ పార్టీ సమన్వయ కర్తగా ఎక్కువగా పనిచేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ తన కుమారుడికి లేదా తమ్ముడికి టికెట్ ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. ముఖ్యమంత్రికి ఆయన బాగా సన్నిహితుడు. కానీ, డాక్టర్ ఈవూరు గణేష్‌ను ఇప్పుడు సమన్వయకర్తగా ప్రకటించేశారు. దీంతో మోపిదేవి కాక మీద ఉన్నారు ఇక

**తాడికొండలో పరిస్థితి మరోలా ఉంది**

తాడికొండలో కత్తెర సురేష్ సమన్వయకర్తగా పనిచేస్తున్నారు. ఆయన భార్య క్రిస్టినా 2014లో ఇక్కడ వైసీపీ తరఫున పోటీ చేశారు. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే శ్రీదేవి పార్టీకి దూరమవడంతో నియోజకవర్గ బాధ్యతలను సురేష్ చూసుకుంటున్నారు. చివరి నిమిషంలో క్రిస్టినాకు టికెట్ ఇస్తాం రాజ్యాధ్ లేదా సురేష్‌నే కొనసాగిస్తామని పార్టీ అధినాయకత్వం వారికి హామీ ఇచ్చింది. ఇప్పుడవన్నీ గాలికిపోయాయి. మాజీ హోం మంత్రి సుచరిత కోరుకోవడంతో ఆమెకు తాడికొండ స్థానం అప్పగించారు. దీంతో కత్తెర సురేష్ పరిస్థితి అడకత్తెరలో పోకచక్కలా మారింది.

**మంగళగిరిలో ఆర్కే పరిస్థితి దారుణం**

మంగళగిరిలో జగన్ సొంత మనిషి ఆళ్ల రామకృష్ణా రెడ్డి(ఆర్కే)కి మంగళం పాడేశారు. ఆయన స్థానంలో ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవికి పార్టీ బాధ్యతలు అప్పగించారు. దీంతో పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఆర్కేను సముదాయించేందుకు ఆయన సోదరుడు, ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డినే ముఖ్యమంత్రి ప్రయోగించారు. అన్న వచ్చినా తమ్ముడు వినలేదు. పైగా ఆయన ముందే కార్యకర్తలు టైర్లు తగలబెట్టి ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. చేసేదిలేక అయోధ్యరామిరెడ్డి వెనుదిరిగారు. ఇదిలా ఉండగా పరిస్థితిని గమనించి ముఖ్యమంత్రి సర్దుబాటు యత్నాలు ప్రారంభించారు. సోమవారమే కొందరితో ముఖ్యమంత్రి జగన్ స్వయంగా మాట్లాడి సర్దుబాటు చేసే ప్రయత్నం చేశారు. కొండపి నుంచి వేమూరుకు మార్చిన వరికూటి అశోక్‌బాబుతో కూడా సీఎం మాట్లాడినట్టు తెలిసింది పల్నాడు జిల్లా లో ఉన్న మరో. మంత్రి అంబటి రాంబాబుకు ఈసారి సత్తెనపల్లిలో టికెట్ లేనట్లేనా అనే చర్చ జరుగుతోంది. నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గంలోని చిలకలూరిపేటలో ఇప్పుడు కాపు సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి ఇచ్చినందున అదే నియోజకవర్గ పరిధిలోని సత్తెనపల్లిలో కాపు సామాజిక వర్గానికి చెందిన అంబటికి ఇచ్చే అవకాశంఉండకపోవచ్చనీ వైసీపీ నాయకుల్లో జోరుగా చర్చ జరుగుతుంది.

# పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

## వట్టిచెరుకూరు మండలంలో పర్యటించిన జేసీ

జిల్లాలో మిచాంగ్ తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని, అధైర్యపడవద్దని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. మంగళవారం మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టం జరిగిన పంటల ఎన్యూమరేషన్ కార్యక్రమంను వట్టిచెరుకూరు మండలంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు జి లక్ష్మీ, గుంటూరు ఆర్డీవో శ్రీకర్ తో కలసి పరిశీలించారు. వట్టిచెరుకూరు మండలంలోని అనంతవరప్పాడు, లేమల్లెపాడు, కాట్రపాడులో మిర్చిపొలాలను, వట్టిచెరుకూరులో వరి పొలాలు, కారంపూడిపాడులో తడిచిన ధాన్యంను జిల్లా సంయుక్త కలెక్టర్ పరిశీలించి రైతులతో మాట్లాడి పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ తో మిర్చి సాగు చేసిన రైతులు మాట్లాడుతూ 20 రోజుల్లో మొదటి కోతకు సిద్ధం అయ్యే మిర్చి పొలాలు తుఫాను కారణంగా వర్షం నీటిలో నాని వేరు పూర్తిగా చనిపోయి పంట ఎండిపోతోందని పూర్తిగా పంట నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వరి సాగు చేసిన రైతులు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో పొలాల్లో నీరు నిలవటంతో పంటవాలి పోయి నీటిలో పూర్తిగా నాని పోయిందని, వరి కంకులు మొలకలెత్తిందని తెలిపారు. కౌలు ఎకరానికి రూ.50 వేలు చెల్లించటం జరిగిందని, పంట పెట్టుబడికి రూ. లక్షకు పైగా ఖర్చయిందని తెలిపారు. కారంపూడిపాడులోని రైతులు మాట్లాడుతూ కోసిన వరిని కల్లాల్లో ఎండబెట్టగా తుఫాను కారణంగా వర్షం వల్ల పక్కన ఉన్న డ్రైయిన్ పొంగి ధాన్యం మొత్తం నాని పోయి మొలకలెత్తిందని, రైతులు పూర్తిగా నష్టపోయామని, తడిచిన ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. అదే విధంగా భారీ వర్షాలు వచ్చినప్పుడు పొలాల్లో నీరు వేగవంతంగా వెలుపలికి వెళ్ళేలా వ్యవసాయ డ్రైయిన్లు పూర్తి స్థాయిలో పూడికతీత, అడ్డంకులు తొలగించాలని సంయుక్త కలెక్టర్ ను రైతులు కోరారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మిచాంగ్ తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటల ఎన్యూమరేషన్ మంగళవారం నుంచే ప్రారంభించటం జరిగిందన్నారు. ఎన్యూమరేషన్ కార్యక్రమం డిసెంబరు 18 వరకు జరుగుతుందని, వివరాలను డిసెంబరు 18వ తేదీ నుంచి 22 వరకు సోషల్ ఆడిట్ కోసం సచివాలయాల్లో ప్రదర్శించటం జరుగుతుందన్నారు. వీటిపై ఏమైన అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే మరోసారి పరిశీలించి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. తుది వివరాలను డిసెంబరు 26 తేదికి ప్రభుత్వానికి సమర్పించటం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో రైతుభరోసా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి, పంచాయితీ సెక్రటరీ క్షేత్ర స్థాయిలో పొలాలను పరిశీలించి వివరాలను నమోదు చేయటం జరుగుతుందన్నారు. ఎన్యూమరేషన్ అధికారులు పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతులు అందుబాటులో ఉండి వివరాలు తెలియజేసి సహకరించాలన్నారు. నష్టం జరిగిన ప్రతి పొలాన్ని ఎన్యూమరేషన్ అధికారులు పరిశీలించి వివరాలను నమోదు చేయటం జరుగుతుందన్నారు. ఆలస్యంగా పొలాలు సాగు చేసిన వివరాలను ఈ క్రాప్ బుకింగ్ లో నమోదు చేయటానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ క్రాప్ బుకింగ్ లో పంటలు నమోదు చేయించుకోని వారు వెంటనే వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేయించుకోవాలన్నారు. తడిచిన ధాన్యంను మద్దతు ధరకు కొనుగోలుకు నిబంధనలు సడలించాలని కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు అందించామని, అక్కడి నుంచి అనుమతులు రాగానే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించటం జరుగుతుందన్నారు. నష్టం జరిగిన పంటలకు అవకాశం ఉన్న చోట సస్యరక్షణ చర్యలకు వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచనలను పాటించాలన్నారు. ఇరిగేషన్ డ్రైయిన్లు పూర్తి స్థాయిలో పూడికతీత తీసేందుకు ఇరిగేషన్, డ్రైనేజీ అధికారుల ద్వారా వివరాలు తెలుసుకొని చర్యలు తీసుకుంటామన్నారు. నష్టం జరిగిన ప్రతి పంట వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా వ్యవసాయశాఖ, ఉద్యాన శాఖ అధికారులు మండల స్థాయి అధికారుల ద్వారా క్షేత్ర స్థాయి ఉద్యోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కల్లాల్లో తడిచిన ధాన్యం శాంపిల్స్ తీసుకొని, నష్టం పై పూర్తి నివేదికను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, హార్టి కల్చర్ సైంటిస్టు డా. గిరిధరరావు, డీసీఎంఎస్ మేనేజర్ హరిగోపాల్, తహశీల్దారు నాసరయ్య, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు జైలు శిక్ష

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నిర్లక్ష్యం ఓ మునిసిపల్ కమిషనర్ కొంప ముంచింది. కొత్తపేటలో ప్రైవేటు భూమిని ఆక్రమించి, కోర్టు ధిక్కార కేసులో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు తెలంగాణ హైకోర్టు ఒక నెల సాధారణ జైలు శిక్ష విధించింది. అంతేకాదు రూ.2,000 జరిమానాతో పాటు 2024 జనవరి 2వ తేదీన హైకోర్టు రిజిస్ట్రారు కార్యాలయంలో లొంగిపోవాలని ఆదేశించింది హైకోర్టు. గుంటూరు నగరంలోని కొత్తపేటలో యడవల్లి వారి సత్రానికి చెందిన 3,300 గజాల స్థలాన్ని 1965వ సంవత్సరంలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆక్రమించి ఇప్పటికీ కాసుశాయమ్మ పేరుతో పాఠశాల నిర్వహిస్తున్నారు. అయితే, ఈనాటి వరకూ ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా అక్రమంగా సత్రం ఆస్తిని ఉపయోగిస్తుండంతో, విజయవాడకు చెందిన కప్పగంతు జానకిరాం హైదరాబాద్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది ఫణిదత్ చాణక్య వాదనలు వినిపించారు. సక్రమమైన లీజు లేకుండా సత్రం ఆస్తిని స్వాధీనం చేసుకున్నవారు ఎవరైనా సరే, అక్రమ ఆక్రమణదారులే అవుతారని వాదించారు న్యాయవాది ఫణిదత్. ఇందుకు ప్రభుత్వ శాఖలు కూడా మినహాయింపు కాదని, అనుమతి లేకుండా ఏళ్ళ తరబడి సత్రం ఆస్తిని అనుభవించడం చట్ట విరుద్ధమని హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సత్రానికి బాకాయి పడిన రూ. 2 కోట్ల 70 లక్షలను తక్షణమే చెల్లించి, ఆస్తిని ఖాళీ చేయమని ఆదేశించమని హైకోర్టుకు నివేదించారు. దీనిపై విచారణ జరిపిన హైదరాబాద్ హైకోర్టు.. ఈ మేరకు తీర్పునిచ్చారు. దీంతో కౌంటర్ దాఖలు చేసింది గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్. సదరు బకాయిలు చెల్లించలేని స్థితిలో జీఎంసీ ఉన్నదని, పేదల సంక్షేమం కొరకు ఉచిత పాఠశాల నిర్వహిస్తున్నామని, బకాయిలు రద్దు కోరుతున్నామని తెలిపారు. కానీ హైకోర్టు తాత్కాలిక ఏర్పాటుగా గతేడాది ఏప్రిల్ 12న మధ్యంతర ఉత్తర్వులు జారీచేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మే 12వ తేదీ నాటికి రూ. 25 లక్షలు చెల్లించాలని, తక్షణమే ప్రతి నెలా ప్రతి చదరపు అడుగుకి రూ.2/- చొప్పున అద్దె చెల్లించాలని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ వారిని ఆదేశించింది కోర్టు. హైకోర్టు ఉత్తర్వులను ఉద్దేశ పూర్వకంగా అమలుచేయకపోవడంతో, జీఎంసీ కమిషనర్‌ను కోర్టు ధిక్కార నేరం క్రింద పరిగణిస్తూ, ఒక నెల రోజులు సాధారణ జైలు శిక్ష, రూ.2,000 జరిమానా విధిస్తూ, 2024 జనవరి 2వ తేదీన హైకోర్టు రిజిస్ట్రారు కార్యాలయంలో లొంగిపోవాలని ఆదేశించింది హైదరాబాద్ హైకోర్టు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

# పేదల జీవితాలలో వెలుగులు జగన్ తోనే సాధ్యం



తెనాలి, మేజర్ న్యూస్: సంక్షేమ పథకాలు కొనసాగుతు పేదల జీవితాలలో వెలుగులు ఉండా లంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా రావాలని మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. స్థానిక 32వ వార్డులోని 37వ సచివా లయంలో వై ఏపి నీడ్ జగన్ అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి వార్డులో జరిగిన సంక్షేమ పథకాల లబ్ధిదా రుల వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాధిక మాట్లాడుతూ పేదలు సంతోషంగా జీవించాలంటే మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని జగన్మోహన్ ద్వారానే ప్రజా సంక్షేమం జరుగు తుందన్నారు. కౌన్సిలర్ మట్లపూడి సంద్యారాణి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసే బాధ్యత మనపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాడిబోయిన రామయ్య,షేక్ దుబాయ్ బాబు,మట్లపూడి రాజేశ్వర రావు, వార్డు కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలి

పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మంగళ వారం ఏపీ అంగన్వాడి అండ్ హెల్పర్స్ యూని యన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెదకాకాని సెంటర్లో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సమ్మె శిబిరం నిర్వహించారు అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యూటీ అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని మినీ సెంటర్లో ను మెయిన్ సెంటర్లుగా మార్చాలని వర్కర్లతో సమానంగా వేత నాలు ఇవ్వాలని మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాల ని హెల్పర్ల ప్రమోషణకు వయోపరిమితి 50 సంవ త్సరాలకు పెంచాలని రాజకీయ వేధింపులు మాను కోవాలని ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని అన్ని యా ప్లను కలిపి ఒకే యాప్ గా మార్చాలని సర్వీసులో



ఉండి చనిపోయిన అంగన్వాడీల కుటుంబంలో ఒకరుకి ఉద్యోగం ఇవ్వాలని బీమా అమలు చేయాలని పెండింగులో ఉన్న సెంటర్లు అద్దెలు వెంటనే చెల్లించాలని 2017 నుండి ఇవ్వవలసిన టిఏ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాల ని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్స రాలకు పెంచాలని జరుగుతున్న సమ్మెకి సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ సంపూర్ణమైన మద్దతు ప్రకటించారు ఈ సమ్మెకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ సంఘీభా వం తెలియజేస్తూ మురళీకృష్ణ మాట్లాడు తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తా మని అన్నారు ఈ సమ్మెకు పెద్దకాకాని మండల ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కే కొండలు కేసాని గోపి సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో బీ సాంబయ్య కే సత్యనారాయణ వి శివయ్య ఎస్ నేలాంబరం తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదుకు రైతులు సహకరించాలి మండల వ్యవసాయ అధికారి పి. శిరీష



దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలో ఇటీవల కురిసిన తుఫాను కారణంగా అధిక వర్షాలు పడటం వల్ల పంట నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారి పి. శిరీష తెలిపారు .అధిక వర్షాలకు అరటి, పసుపు ,మినుము, వరి పంటలకు నష్టం వాటిలిందని ప్రాథమికంగా గుర్తిం చి, పంట నమోదును. అంచనా వేస్తున్నట్లుగా శిరీష తెలిపారు. కలెక్టర్ ఉత్తర్వులు మేరకు గ్రామ స్థాయిలో మండల స్థాయిలో అధికార బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామస్థా యిలో వీఆర్వో, విఏఏ, పంచాయతీ సెక్రటరీలు పంట నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందని శిరీష అన్నారు. ఈ నెల 18వ తేదీ లోపల పంట అంచనా లిస్టును తయారుచేసి సంబం ధిత లిస్టును ఆర్బికే లందు పొందుపరచ టం. జరుగుతుందన్నా రు. పంట నష్టా న్ని అంచనా వేసేందుకు ముందుగా రైతు లకు సమాచారం ఇవ్వడం జరుగుతుంద న్నారు .పంట నష్టం వాటిల్లిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని పి .శిరీష తెలిపారు. పంట నష్టపోయిన రైతు వరి పొలం ,పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్ కాపీలు తీసుకుని, రైతు తమ పొలం చూపించి పంట నష్టా న్ని నమోదు చేయించుకోవాలని పి .శిరీష వ్యవసా య రైతులను కోరారు. దుగ్గిరాల మండలంలో తుఫాను కి పంట నష్టపోయిన పంటలను గుర్తించేందుకు అధికారులు రెండు రోజుల నుండి పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు అగ్రికల్చర్ అధికారి వీఆర్వో ,పంచాయతీ సెక్రెటరీ గ్రామస్థాయిలో పరిశీలించి పంట నష్టం ను అంచనా వేస్తున్నారు. ఒక్కొక్క పంటకు ఒక్కొక్క విధంగా ప్రభుత్వ నష్టపరిహాన్ని అందజేసింది. వరి పంటకు ఎకరానికి 6,800 మొక్కజొన్న హెక్టార్ కి 12,500 సపోటా, జామకు 22,500. రూపాయలు. అరటి పంటకు ఎకరా నికి 25,000 వేలు ప్రభుత్వం ప్రకటించినట్లుగా తెలుస్తుంది .రైతులు ముందు గానే పంట నష్టం అంచనా వేసే 0దుకు గత రెండు రోజుల నుండి పంట నష్టాన్ని అంచనా వేస్తు న్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు ఏ ప్రాంతంలో. పర్యటించే విషయాన్ని అధికారులు ముందుగానే రైతులకు తెలియపరచడం జరుగు తుందన్నారు. కావున రైతులు పంట నమోదుకు సహకరించాలని కోరారు.ముందుగా దుగ్గిరాల గ్రామంలో పంట నష్టాన్ని అంచనా వేసేందుకు అధికారులు పంట పొలాలను పరిశీలించి రైతుల వద్ద నుండి వివరాలను సేకరిస్తున్నారు. తుఫాను తాకిడికి నష్టపోయిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగిం చుకుని తమ పంట ను నమోదు చేయించుకోవా లని మండల అధికారులు. కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి. శిరీష, ఏ ఈ ఓ రమేష్ బాబు, వి ఏ ఏ రైతులు తదిత రులు పాల్గొన్నారు.

# మాదిగ యువకుడి ఆత్మ హత్యకు కారకులైన యర్రగొండపాలెం సి ఐ, సిబ్బందిన సస్పెండ్ చేయాలి

గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : రిజర్వేషన్ పోరాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు. పోలీసుల వేధింపుల వలన మృతి చెందిన నాగి పోగు మోజేష్ (18) దళిత మాదిగ యువకుడి మరణం పై మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం గుంటూరు పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తులసి హాస్పటల్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ నెల ఆరవ తేదీన ప్రకాశం జిల్లా మల్లాపాలెం గ్రామం పుల్లలచెరువు మండలం ఎర్రగొండపాలెం నియోజకవర్గంకు చెందిన నాగిపోగు మోజేష్ దళిత మాదిగ యువకుడు తనకు సంబంధం లేని కేసులో స్థానిక సీఐ, ఎస్సై పోలీస్ స్టేషన్ కి పిలిపించి శారీ రకంగా బాధించి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బూతులు తిడుతూ అవమానించిన నేపథ్యంలో నాగిపోగు మోజేష్ మాదిగ పోలీస్ స్టేషన్ లోనే అదే రోజు సాయంత్రం ఒంటిపై పెట్రోల్ పోసుకొని తగలబడుతూ నా చావుకు



కారణం సి ఐ, ఎస్ ఐ లు అని, వీరు నన్ను కేసులో విరికించిన ఎస్ఐ, సీఐ లు నని జరిగిన నేపథ్యంలో నాగిపోగు మోజేష్ మాదిగ మరణానికి కారణమైన ఎర్రగొండపాలెం నియోజకవర్గ సీఐ మరియు ఎస్సై లను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం. దళితులకు రక్షణగా ఉండా ల్సిన పోలీసులే దళితుల ప్రాణాలు పోవడానికి కారకులవుతున్నారు, మోజెస్ మరణానికి కారణ మైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని మోజేష్ మరణం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం మూడు ఎకరాల సాగు భూమి ఆర్థికపరమైనటు వంటి సహకారాన్ని అందించాలని ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ రుద్రపోగు సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వేమూరు సుధీర్ మాదిగ, ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఆదిమలపు ప్రకాష్ మాదిగ, గుంటూరు జిల్లా ఎంఎస్పి కన్వీనర్ కూచిపూడి సత్యం మాదిగ, చలివేంద్ర వెంకటేశ్వరరావు మాదిగ, తోడేటి ఏసుపాదం మాదిగ, పల్లెపోగు రాజారావు మాదిగ, గాలిముట్టి కిరణ్, కుమార్ మాదిగ రాజు మాదిగ వాణి మాదిగ తబిత మాదిగ పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో ఎస్సీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

మంగళగిరి మేజర్ న్యూస్: రానున్న 2024ఎన్నికల్లో ఎస్సీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, లేకుంటే ఎస్సీ కమ్యూనిటీ నుంచి అభ్యర్థిని నిలబెట్టి విజయమో...పరాజయమో తేల్చుకుంటామని మాదిగ ఆర్థికాభివృద్ధి చైతన్య సమితి (ఎంఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు బేతపూడి సాంబయ్య అన్నారు. నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో ఎస్సీలకు రాజకీయపరంగా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా నేటికీ మంగళగిరి నియోజకవర్గంలో ఎస్సీలకు తగిన గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ సామాజిక వర్గమైన మాలలు, మాదిగలు కలిసి 70వేల ఓట్ల నుంచి 75వేల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. అటువంటి ఎస్సీ సామాజిక వర్గం ప్రజలు జెండాలు మోయడానికి, జిందాబాద్ లు కొట్టడానికే పనికొచ్చారే తప్ప పరిపాలనా విధానంలో అణకదొక్కబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికైన ఎవరూ కూడా ఎస్సీలకు సరైన ప్రాధాన్యత ఇవ్వ లేదని, ఎస్సీలు ఓట్లు వేయడానికే పనికి వస్తారా? రాజకీయ నాయకులుగా పనికి రారా? అంటూ ఆయన ప్రశ్నించారు. బీసీ సామాజిక వర్గంలో 50వేల ఓటు బ్యాంకు ఉన్న టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం, వైఎస్సార్ సీపీ లకు చెందిన నాయకులు పెత్తనాలు చేస్తే ఎస్సీలు మాత్రం చేతులు కట్టుకుని నిలబడాలా? ఇక ఆ చేతులు కట్టుకునే కాలం చెల్లిందన్నారు. 2024 లో ఎస్సీలకు గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాల, మాదిగల మధ్య విభేదాలు లేవని, రానున్న ఎన్నికల్లో ఐక్యంగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ కురగంటి ఆదామ్, వైఎస్సార్ సీపీ అభిమానులు వడ్డే రామారావు, నల్లూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా స్వామివారి కళ్యాణం



గోరంట్ల (గుంటూరు రూరల్), మేజర్ న్యూస్ : గుంటూరు నగర శివారు గోరంట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి సొసైటీ ఆలయంలో స్వామి వారి దశావతార కల్యాణ మహో త్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమైనవి. ఈ సంద ర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, విశేషాలంకారాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం సుదర్శనహో మం, రాత్రి మత్స్యావతార కళ్యాణం ను కనుల పండు గగా నిర్వహిం చారు. ఈనెల 21వ తేదీ తో కార్యక్రమాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు ఆలయంలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కీర్తి చేకూరి



గుంటూరు, మేజర్ న్యూస్ : రాజకీయ పార్టీల నుండి అందిన ఆర్జీలు, ఫిర్యాదులను వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ కె.లక్ష్మీ శివజ్యోతి తెలిపారు. కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు మంగళవారం అదనపు కమిషనర్ చాంబర్ లో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశాల్లో అందించిన ఫిర్యాదులు, అర్జీలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, క్షేత్ర స్థాయిలో బిఎల్ఓలు పరిశీలించాలన్నారు. ఈ నెల 9వ తేదీతో నూతన ఓటు దరఖాస్తు, మార్పులు, చేర్పులకు గడువు ముగిసినందున, 9 వరకు అందిన వివిధ ఫారాలను బిఎల్ఓలు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, రోజువారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో ఏఈఆర్ఓ బి.శ్రీనివాసరావు, సూపరిండెంట్ పద్మ, టిడిపి నుండి ఓంకార్, బిఎస్పి నుండి సిహెచ్.వాసు, వైసిపి నుండి జాని బాష, బిజెపి నుండి ఆర్.భాస్కరావు, అమ్ ఆద్మీ నుండి సేవకుమార్, సిపిఎం నుండి షేక్ ఖాసిం పాల్గొన్నారు.

## అంగనవాడీల సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె



మంగళగిరి, మేజర్ న్యూస్: అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో అంగన్వాడీల నిరవధిక సమ్మె శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు జె వ రాఘవులు, యూనియన్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు మాట్లాడుతూ అంగన్వాడీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. సుప్రీంకోర్టు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయడం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అయిన తర్వాత అమలు చేయకపోగా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పని భారం నుంచి అంగన్వాడీలకు మనోవేదనకు గురి చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వేతనం ఇస్తానని చెప్పి విస్మరించారని అన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన తీవ్రతరం చేస్తామని, సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. తొలుత మంగళగిరి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలు మరి బాలకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలియజేశారు. అదేవిధంగా ఏఐటీయూసీ నాయకులు ఏ ప్రభాకర్, నందం బ్రహ్మేశ్వర, జి దుర్గారావు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎం పకీరియా, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం బాలాజీ, యూనియన్ నాయకులు హేమలత, జయశ్రీ, రుక్మిణి, తిరుపతమ్మ, సుహాసిని, మేరీ, భూలక్ష్మి, వినీల పాల్గొన్నారు.

## లాలుపురం శివాలయంలో విశేష పూజలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మం డలం లాలు పురం అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి రోజు సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివునికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారం ఏర్పాటు చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. సాయంత్రం కర్పూర జ్యోతిని వెలిగించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ తన్నీరు సత్యనారాయణ ఏర్పా ట్లను పర్యవేక్షించారు. లాలుపురం తో పాటు గుంటూరు పరిసర ప్రాంతాల కు చెందిన సుమారు 6 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు సమాచారం.

## బాల కార్మికులకు విముక్తి : ఎస్పీ





గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: జిల్లాలో 55 మంది బాల కార్మికులకు పోలీసులు విముక్తి కలిగించారు. 'ఆపరేషన్ స్వేచ్' స్వేచ్ఛలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం సిఐడి అధికారులు ఆదేశాల మేరకు సి ఐ డి యస్ పి సరిత ఆధ్వర్యంలో "ఆపరేషన్ స్వేచ్" కార్యక్రమం జిల్లాలో నిర్వహించారు. నవంబర్ నెల 20 వ తేదీ నుండి ఈనెల 10 వతేదీ వరకు గుంటూరు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది, లేబర్ డిపార్ట్మెంట్ మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్ వారితో సంయుక్తంగా హెూటల్స్, జ్యూస్ షాపు, మెకానిక్ షాపులు,ఇటుక బట్టీలు, షాపింగ్ మాల్స్, స్పిన్నింగ్ మిల్స్, వాటర్ ప్లాంట్స్, సూపర్ మార్కెట్లు , కార్ మరియు బైక్ సర్వీస్ పాయింట్లు, ఆటో గ్యారేజ్ వాటిలో "ఆపరేషన్ స్వేచ్ఛ" కార్యక్రమంలో భాగంగా తనిఖీలు నిర్వహించినారు. సుమారు 55 మంది బాల కార్మికులకు విముక్తి కలిగించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. విముక్తి అయిన 55 మందిలో చాలా మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారు. కొందరు మన రాష్ట్రం నకు చెందిన వారు ఉన్నారు. తల్లిదండ్రులకు సమాచారం అందించి కౌన్సె లింగ్ నిర్వహించి చదువుకొనే విధంగా వారిని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమంలో ఏ హెచ్ టి యు ఇన్చార్జి సి ఐ నిస్సార్ బాషా, బేబీ రాణి, లక్ష్మి, చైల్డ్ లేబర్ మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 2030 నాటికి ఈవీ ఇండస్ట్రీలో 50 మిలియన్ ఉద్యోగాలు : డాక్టర్ టీ.రమేష్





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 2030 సంవత్సరం నాటికి ఈవీ ( ఎలక్ట్రిక్ వెహికల్) ఇండస్ట్రీలో 50 మిలియన్ ఉద్యోగాలు క్రియేట్ చేయబడుతాయని ఎన్ఐటీ ఏపీ ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టీ.రమేష్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలలోని ఈఈఈ విభాగం వారు ఏఐసీటీఈ ఆర్థిక సహకారంతో " సర్టైన్ ఆస్పెక్ట్స్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ టు అచీవ్ సస్టైనబుల్ ఎనర్జీ" అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహించనున్న అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఐటీ ఏపీ ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టీ.రమేష్ మాట్లాడుతూ భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వెహికల్స్‌దేనని పేర్కొన్నారు. దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న జనాభా వలన ఎలక్ట్రిక్ వెహికల్స్ వినియోగం పెరిగిందన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీలకు ఎలక్ట్రిక్ వెహికల్స్‌లలో వినియోగించే టెక్నాలజీలపైన అనుభవం కలిగిన వారు తక్కువగా ఉండటం ప్రధాన సమస్యగా మారిందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ ఎలక్ట్రిక్ వెహికల్స్‌లో వినియోగించే టెక్నాలజీల మీద పట్టు సాధించినట్లైతే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలియజేసారు. 2026 సంవత్స రం కల్లా ఇండియన్ ఆటోమొబైల్ రంగం బిజినెస్ 300 యూఎస్ బిలియన్ డాలర్లకు చేరుకుంటుం దని తెలిపారు. విదార్యులు కేవ లం ఉద్యోగాలకే పరిమితం అవ్వ కుండా స్టార్టప్స్‌ను మొదలుపెట్టి ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా కూడా ఎదగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిప తులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదవాడి పొట్ట కొడుతున్న ప్రభుత్వం - నసీర్ మొహమ్మద్



గుంటూరు, మేజర్ న్యూస్: బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 15 వ డివిజన్ ఐ పి డి కాలనీ లో ప్రతి ఇంటికి తిరుగుతు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను వివరిస్తూ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు గారి అవసరం ఎంత ఉందో తెలియజేస్తున్న గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, జాగార్లమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి వచ్చాక చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదవాడిని దోపిడీ చేసే విధానాలకు శ్రీకారం చుట్టాడని దానితో ప్రతి పేదవాడు బతకలేని స్థితిలోకి వచ్చాడని అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుకని నిలిపివేసి కార్మికుల పట్టగొట్టిన జగన్ రెడ్డి ఇసుక పాలసీని పెత్తందారులకు అప్పజెప్పి వందల కోట్లు దోచుకున్నాడని ఈ ప్రభుత్వంలో కార్మికులకు పనులు లేక జీవనం కష్టతరం అయిందని గతంలో చంద్రబాబు నాయుడు గారు ఉచితంగా ఇసుకను ఇస్తే ఇప్పుడు జగన్ రెడ్డి లారికి 18000 చొప్పున వసూలు చేస్తున్నాడని దీనితో నిర్మాణ రంగం మొత్తం ఆగిపోయిందని రోడ్డు టాక్స్ పేరిట లారీలకు అధిక పన్నులు వసూలు చేయడంతో వారి జీవితాలు దయనీయంగా మారాయని మళ్లీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారు వస్తే తప్ప కార్మిక రంగం ముందుకు సాగదని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సురే శ్రీనివాస్ రావు, పుట్టగంటి వెంకటేశ్వర్లు, ఈర్ల గురవయ్య, బీరం వెంకటేశ్వరవు, మల్లెంపూడి శ్రీనివాస్ రావు, చెన్నూపాటి రాజశేఖర్, వజ్జా లక్ష్మి, ఆంజనేయ ప్రసాద్, బ్రమసా నిశ్రీను, మాలకొండయ్య, టీడీపీ కార్పొరేటర్లు యల్లవుల అశోక్, పోతురాజు సమత, గోళ్ళ ప్రభాకర్, వెల్చూరి కిరణ్, శ్రీను నాయక్, షైక్ ఖరీముల్లా, రెహమునిస, జమీర్, ఉస్మాన్, దొడ్డి నాగరాజు, బాజీ, హన్ను, నాగరాజు ఖాసీం వలి, జనసేన నాయకులు :- రాతం శెట్టి జగన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వానికి బీసీలు ఇప్పుడు గుర్తొచ్చారా : చిల్లపల్లి శ్రీనివాసరావు





మంగళగిరి, మేజర్ న్యూస్: వైకాపా ప్రభుత్వానికి బీసీలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని, మంగళగిరి వైకాపా సీటు బీసీ కి కేటాయిస్తూ ప్రకటించటంపై జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మంగళగిరి జనసేన నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా రాజకీయ ఎత్తుగడ అని ప్రజలందరూ గమనించాలని అన్నారు. పవన్ కళ్యాణ్ చేనేతలకు బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటానని మాట ఇచ్చి మంగళగిరి నియోజకవర్గంలో బీసీ వర్గానికి చెందిన తనను జనసేన మంగళగిరి ఇన్చార్జిగా నియమించారని ఉన్నారు. విశాఖపట్నంలో శాంతియుతంగా నిరసన తెలపటానికి వెళ్తున్న జనసేన రాయకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయాటాన్ని తీవ్రంగా ఖండించారు. జనసేన మంగళగిరి రూరల్ పార్టీ అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు మాట్లాడు ఓతూ రానున్న ఎన్నికల్లో మంగళగిరి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి గా బీసీ కేటాగిరికి చెందిన చిల్లపల్లి శ్రీనివాసరావుకు ఇవ్వా లని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాస రావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపికి కౌంట్ డౌన్ మొదలైంది: డేగల ప్రభాకర్



గుంటూరు, మేజర్ న్యూస్: మంగళవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకరులతో మాట్లాడాతు. వచ్చే ఎన్నికల్లో వైసిపి పతనం తప్పదని గుర్తించిన జగన్ రెడ్డి, ప్రజా వ్యతిరేకతను దారి మళ్లించేందుకు అభ్యర్థుల్ని మార్చి కొత్త నాటకానికి తెరలేపారు అన్నారు. 11మంది ఇన్చార్జిలను అందులోనూ ముగ్గురు మంత్రులను మార్చడం చూస్తుంటే జగన్ రెడ్డి ఓటమి భయానికి నిదర్శనం అన్నారు. మంత్రుల స్థానాలను కూడా మారుస్తున్నారంటే శాఖా పరంగా వారు విఫలమైనట్లేనా అని ప్రశ్నించారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా చేసిన జగన్ రెడ్డిని సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. చెల్లుబాటు కానీ కాసుల్ని ఎక్కడకు తీసుకెళ్లిన ప్రయోజనం లేదన్నట్లు, సొంత నియోజకవర్గాలలో పనికిరాని వారిని పక్క నియోజకవర్గాలలో నియమించినంత మాత్రాన సాధించేదేంటని ప్రశ్నించారు. ఓడిపోయే స్థానాలలో బిసి, ఎస్సీలను నియమించి మరోసారి కపట నాటకాన్ని జగన్ రెడ్డి ప్రదర్శిస్తున్నారన్నారు. ఇన్చార్జిల మార్పిడితో గెలుపు సాధ్యమైపోతుంది అన్నట్లుగా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు జగన్ రెడ్డి. జగన్ రెడ్డి జిమ్మిక్కులు, మ్యాజిక్కులు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి సింగిల్ డిజిట్ కూడా కష్టమేనని ప్రశాంత్ కిషోర్ గతంలోనే తేల్చి చెప్పేశాడు. దీంతో ఏం చేయాలో తెలియని దుస్థితిలో సామాజిక న్యాయం అంటూ సామాజిక విద్రోహానికి జగన్ రెడ్డి తెరలేపాడు. జగన్ రెడ్డి కుట్రల్ని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని జగన్ రెడ్డి గుర్తించాలన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి




దుగ్గిరాల, మేజర్ న్యూస్ : అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం దుగ్గిరాల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు నిరోధిక సమ్మె చేపట్టారు .అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు నిరోధక సమ్మెకు మద్దతుగా సిఐటియు మండల ఉపాధ్యక్షులు జె ట్టి బాలరాజు హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, రాష్ట్ర, మండల వ్యాప్తంగా నిరసనలు . కొనసాగుతున్నాయన్నారు.. సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలు నిరసనలు ,చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కనీస వేతనం 20,000 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ప్రకటించినప్పటికీ ,అమలు కానీ పరిస్థితిగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు తీర్చి, వేతనాలు పెంచే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తలు పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా చేరుకొని నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి గొర్రెపాటి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు యార్లగడ్డ శివయ్య, అంగన్వాడి కార్యకర్తలు విజయ, సిహెచ్ నాగమణి, అన్నపూర్ణ, కమల కుమారి, వెంకటేశ్వరమ్మ, మీనా కుమారి, ధనలక్ష్మి, ఆయాలు శిరీష, ఉష, భూలక్ష్మి, కృష్ణకుమారి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా భగవద్గీత పారాయణ



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు చౌడవరం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమం (దత్త పీఠం) ఆధ్వర్యంలో భగవద్గీత అఖండ అహోరాత్ర సంపూర్ణ పారాయణ కార్యక్రమం నేత్రపర్వంగా సాగుతోంది. గుంటూరు నగరం బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఆదివారం లలితా పీఠం వ్యవస్థాపకులు సుబ్రహ్మణ్యశర్మ (శర్మజీ) కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుంటూరు నగరం తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ గీతాపారాయణ యజ్ఞంలో పాల్గొంటున్నారు. కార్యక్రమాన్ని శ్రీ దత్త హ్యూమన్ సర్వీసెస్ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 16వ తేదీ శనివారంతో కార్యక్రమం ముగియనున్నట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ ఆడిటర్ గోపికృష్ణ, సీతారామిరెడ్డి, బి ఎల్ కే కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాహు కేతు పూజలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు



పెదకాకాని మేజర్ న్యూస్ : కార్తీక మాస అమావాస్య మంగళవారం సందర్భంగా పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో రాహు కేతు పూజలు భక్తులు అధిక సంఖ్యలో జరిపించుకున్నారు. 677 టికెట్లు భక్తులకు విక్రయించినట్లు ఆలయ సహాయ కమిషనర్ యన్ .శ్రీనివాసరెడ్డి , పాలక మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు. రాహు కేతు పూజల ద్వారా రూ. 3,38,500/-లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా దేవస్థాన అధికారులు పాలకమండలి వారు ప్రత్యేక ఏర్పాట్లు చేసినారు.

## మాస్టర్ అథ్లెటిక్స్ లో రెండు బంగారు పతకాలు పొందిన దీ వి సీతారామమూర్తి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ,జాతీయ క్రీడాకారుడు దీవి సీతారామమూర్తి మాస్టర్ అథ్లెటిక్స్ లో పాల్గొని రెండు బంగారు పథకాలు, ప్రశంసా పత్రం అందుకున్నట్లు సీతారామమూర్తి మంగళవారం తెలిపారు. ఈనెల 8 ,9 ,10 తేదీల్లో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో 70, సంవత్సరాల విభాగాలలో లాంగ్ జంప్ ,ట్రిపుల్ జంప్ లోపాల్గొని రెండు బంగారు పథకాలు, ప్రశంసా పత్రా.లను పొందినట్లు తెలిపారు. మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పథకాలను పొందిన దీవి సీతారామమూర్తిని తెనాలి పింఛనుదారుల, అధ్యక్ష కార్యదర్శులు. మాచిరాజు రామకృష్ణమూర్తి ,వైఖానస సేవా సంఘం తెనాలి, బ్రాహ్మణ పరిషత్ తెనాలి, గ్రామస్తులు స్నేహితులు ,బంధుమిత్రులు తదితరులు అభినందించారు.

## కోలాహలంగా రెండవ రోజు కొనసాగిన వివిఐటి బాలోత్సవ్-2023



పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రపంచ తెలుగు బాలల పండుగ "వివిఐటి బాలోత్సవ్ 2023" వేడుకలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నందు చిన్నారుల కేరింతలతో రెండవ రోజు కోలాహలంగా సాగాయి. రెండవ రోజు బాలోత్సవ్ నందు నూతనంగా ప్రవేశ పెట్టిన శాస్త్రసాంకేతిక అంశాలలో భాగంగా డిపార్ట్మెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో నిర్వహించిన సైన్స్ ప్రయోగశాల పోటీలను ఆంధ్రప్రదేశ్ నాన్ తెలుగు రెసిడెన్స్ సొసైటీ అధ్యక్షుడు మెడపాటి వెంకట్ ప్రారంభించారు. ఈ పోటీలనందు 250 మంది విద్యార్థులు సామాజిక అంశాల కలయికతో రూపొందించిన 60 శాస్త్రసాంకేతిక ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. రెండవ రోజు పెద్ద మొత్తంలో సందర్శకులు హాజరు కావడంతో బాలోత్సవ్ ప్రాంగణం సందడిగా మారింది. 280 పాఠశాలల నుండి 4000 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. రెండవ రోజు పోటీలలో భాగంగా జానపద నృత్యాలు, నాటికలు, సంగీతం తదితర అంశాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 350 జానపద నృత్యాలు వేదికల వద్ద సందడిగా సాగాయి. బాలబాలికలచే ప్రదర్శించిన 54 నాటికలు చిన్నారులకు సమాజంపట్ల వున్న దృక్పథాన్ని సామాజిక అవగాహనను వెలికితీసే విధంగా సాగాయి. సమాజానికి హితవు పలికే విధంగా విద్యార్థుల ప్రదర్శించిన నాటికలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. కథ, కవిత, లేఖా రచనలు వారిలోని సృజనాత్మకతను వెలికితీసాయి. పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు అనుభవాల మార్పిడి కోత్తధనం నేర్పించటా నికి ఉ పయోగపడేలా న్యాయ నిర్ణేతలు ప్రత్యేక బోధనలు చేసారు. వాద్య సంగీతం లోని రాగప్రధానం, తాళ ప్రధానం, ఆహుతు లను ఆకట్టుకున్నాయి. చిన్నారులు మంచిని అలవరుచుకోవాలని చెడుకు దూరంగా ఉండాలం టూ బుద్ధికి కాపలా అవసరం అంటూ రసఝరి మండలి పొన్నురు వారిచే ప్రదర్శించిన "కాపలా" నాటిక విద్యార్థులు. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## పెద్దలకు అందుబాటులోకి బీసిజి వ్యాక్సిన్



తెనాలి, మేజర్ న్యూస్ : కేంద్ర,రాష్ట్ర సూచనలు మేరకు పెద్దలకు కూడా బీసిజి వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందని ఈ నెలాఖరులోగా తెనాలి మండల, పట్టణ, కొల్లిపర, దుగ్గిరాల ఏరియాల్లోకి అందుబాటులోకి వస్తుందని తెనాలి టీబీ యూనిట్ సూపర్వైజర్ పల్లికొండ రవికుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని నందులపేట అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్ నందు మంగళవారం ఏర్పాటు చేసిన ఆశాడే సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో 60 సంవత్సరాలు పై బడిన వయో వృద్ధులకు,18 ఏళ్ళు పైబడి షుగర్ వ్యాధితో బాధపడుతు న్న ధూమపానం చేసే వారికి వేయబడినని తెలిపారు. 2018 ఏడాది నుంచి 2023 మధ్యన క్షయవ్యాధితో ఇబ్బంది పడుతున్న వారి కుటుంబ సభ్యులకు ఈ వ్యాక్సిన్ తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో వేయబడినని చెప్పారు.ఈ కార్యక్రమం లో యూపిహెచ్సి జాన్,హెచ్వి పుష్ప లత, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## 9 రోజుల పాటు అష్టోత్తర కుండాత్మక అష్టలక్ష్మీ మహా యాగములు



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు రూరల్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ నందు గల శ్రీ చైతన్య కాలేజ్ గ్రౌండ్ నందు ఈ నెల 14వ తేదీ నుండి 22వ తేదీ వరకు అష్టలక్ష్మీ యాగములు మరియు లక్ష్మీ నారాయణుల కళ్యాణం వైభవోపేతంగా జరగనుందని నిర్వాహ కులు కన్నసాని శ్రీనివాసు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ శ్రీ విశ్వగా యత్రి పీఠం ఉపాసకులు శ్రీ వెల్లటూరి ప్రసాదచారి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరగనున్నాయ ని, ఈ 9 రోజులు ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం వరకు సుమారు 7 వేల మంది పుణ్య దంపతులతో 108 హోమ గుండాల ద్వారా పూజలు నిర్వహిస్తారని 22వ తేదీన ఉదయం మహా మంగళ పూర్ణాహుతి , సాయంత్రం కోటి తలంబ్రాలతో లక్ష్మీనారాయణుల కళ్యాణం జరుగుతుందన్నారు. గుంటూరు నగర ప్రజలు ఈ పూజా కార్యాక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక సభ్యులు ఆలేటి నాగలక్ష్మీ, కన్నసాని బాజీ, అడపా ఫణీంద్ర, వేల్పుల కోటేశ్వరరావు, మాజేటి వేణు, హర్షవర్ధన్ శాస్త్రి, కిషోర్, సుధామాధవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బాప్టిస్ట్ పేట్ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ లీగ్




మంగళగిరి, మేజర్ న్యూస్ : బాప్టిస్టు యూత్ వారు గత రెండు రోజులల నుండి నారాలోకేష్ క్రీడా ప్రాంగణంలో బాప్టిస్టు యూత్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ - 2023 సందర్భంగా వాలీబాల్ లీగ్ ని నిర్వహించారు. ఈ వాలీబాల్ లీగ్ లో బాప్టిస్ట్ ఈగల్ రాయల్స్, బాప్టిస్టు పంథర్స్, బాప్టిస్టు లయన్స్, బాప్టిస్టు రాక్స్ మరియు బాప్టిస్టు స్పర్టన్స్ టీంలు పాల్గొన్నాయి. వీటిలో బాప్టిస్టు రాక్స్ ఫైనల్ లో విజేతగా నిలిచారు. రన్నర్ గా బాప్టిస్టు ఈగల్ రాయల్స్ నిలిచారు. ఈ వాలీబాల్ లీగ్ ని విజయవంతంగా నిర్వహించడానికి బాప్టిస్టు పేట నుండి ఎంతోమంది సహాయకులుగా నిలిచారు. అనంతరం ప్లేయర్స్ కి సర్టిఫికెట్స్, మెమంటోస్ అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మథర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధినేత కొదమల జోసెఫ్ , సీనియర్ జర్నలిస్ట్ బందెల దయాకర్, నిరుపేదల రక్షణ సేవా సంఘం కన్వీనర్ వెలగపాటి విలియం, సి కే హై స్కూల్ పి.ఈ.టి (రిటైర్డ్) యలమంచిలి రాజశేఖర్, కెఎస్ఆర్ ట్రేడింగ్ ప్రొప్రైటర్ కలకోటి సాల్మన్ రాజు, బొక్కినాల యోహాను, వెలగపాటి రవి మరియు బాప్టిస్టు యూత్ వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బాప్టిస్టు యూత్ వాలీబాల్ లీగ్ ఆర్గనైజర్స్ కలకోటి చిన్నబాబు, నూతక్కి రాజు, తగరం రవి, టంగుటూరి ముకేశ్ మరియు బాప్టిస్టు యూత్ స్పోర్ట్స్ క్లబ్ ఆర్గనైజరర్స్ గా వంగూరి రాజారావు, మాతంగి ప్రశాంత్, ముత్యం, మండల జగదీశ్ మరియు కమిటీ వారికి ప్లేయర్స్ అభినందనలు తెలిపారు.